/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

కరీంనగర్
మంగళవారం
07-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 279
పేజీలు : 8

KARIMNAGAR | HYDERABAD | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

అశ్వయుజ మాసం, మంగళవారం, తిథి. దశమి తె.05.51 వరకు, నక్షత్రం: మఖ, మ:04.24 వరకు, వర్జ్యం: ఉ.01.22-03.10 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.36-09.21 వరకు, రాహుకాలం: సా.02.49-04.14 వరకు

## బిల్లుల ఆమోదంలో జాప్యం..

### గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, నవంబర్ 6 :** పలు రాష్ట్రాల్లో గవర్నర్ల తీరుపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. గవర్నర్లకు ఆత్మపరిశీలన అవసరమని వ్యాఖ్యానించింది. పంజాబ్ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ బిల్లుల ఆమోదించడంలో చేస్తున్న జాప్యంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నేతృత్వంలోని ప్రభుత్వం దాఖలు చేసిన పిటిష్న విచారణ సందర్భంగా అత్యున్నత న్యాయస్థానం సోమవారం ఈ ఘాటు వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించిన బిల్లుల అంశం తమ వద్దకు చేరక ముందే గవర్నర్లు తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం ..మిగతా 2లో



## అధికారంలోకి వస్తాం..

### 6గ్యారెంటీ పథకాలు అమలు చేస్తాం
### నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
### ఎంపీ ఉత్తమ్ సమక్షంలో భారీ చేరికలు

**గరిదేపల్లి/మఠంపల్లి, నవంబర్ 6 (మనంన్యూస్):** ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, 6గ్యారెంటీ పథకాలను 100శాతం అమలు చేస్తామని నల్గొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని ..మిగతా 2లో



# ఆనాటి చరిత్ర..
# నేటి చరిత్ర..
# మీ కళ్లముందే

కేసీఆర్ సచ్చుడో..
తెలంగాణ వచ్చుడో..
అనే నినాదంతో ఆమరణ
దీక్ష చేశా....: సీఎం

### తెగించి కొట్లాడితేనే తెలంగాణ ఇచ్చారు
### ఉద్యమాన్ని మలినం పట్టించే ప్రయత్నం చేశారు
### ఎవరి వల్ల తెలంగాణకు న్యాయం జరిగిందో చూడాలి
### నడిగడ్డను ఆగం పట్టించిదెవరో అందరికీ తెలుసు
### గద్వాల సభలో సీఎం కేసీఆర్ పిలుపు

**జోగులాంబ గద్వాల్, నవంబర్ 6 (మనం న్యూస్):** కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో.. అనే నినాదంతో తాను ఆమరణ దీక్ష పడితే మీరంతా ఎక్కడివారు అక్కడ పులిబిడ్డల్లాగా కొట్లాడితేనే తెలంగాణ ఇచ్చింర్రని సీఎం కేసీఆర్ అన్నారు. పోరాడితేనే ఆనాటి కేంద్రం అప్పుడు దిగొచ్చి ప్రకనట చేశారన్నారు. మళ్లా వెనక్కి తీసుకున్నారు. మళ్లీ అందరం కలిసి బ్రహ్మాండంగా కొట్లాడితే తప్పని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చారని ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తు చేశారు. గద్వాల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసం గించారు. కృష్ణా, తుంగభద్ర అనే రెండు నదుల మధ్య ఉన్న నడిగడ్డను కూడా ఆగం పట్టించారు కాంగ్రెస్ నాయకులు. ఆర్డీఎస్ ఆగం పట్టించిన పార్టీ ఎవరిది..? ఆ చరిత్ర కూడా మీ ముందున్నది. ఆనాడు కరువుతో ఏడ్సినం. ఇక తప్పదు అని చెప్పి.. నేను ఉద్యమం మొదలుపెడితే పిడికెడు మందిమి ఉన్నప్పటికీ నా వెంట మీరంతా నడిచారు. అందరం కలిసి పులిబిడ్డల్లాగా లేచి కొట్లాడితే.. 2004లో తెలంగాణ ఇస్తామని మాటిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. పొత్తుతో ఇక్కడ, ఢిల్లీలో గెలిచారు. కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. కానీ రాష్ట్రా న్ని ఇవ్వలేదు. ఇవ్వకపోగా అనేక కథలు పడ్డారు. టీఆర్ఎస్ పార్టీని చీల్చే ప్రయత్నం, ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే ప్రయత్నం చేశారు. ఉద్యమా న్ని మలినం పట్టించే ప్రయత్నం చేశారు. చివరకు మంటరేగి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్ష పడితే మీరంతా ..మిగతా 2లో



కరీంనగర్

## చరిత్రను తిరగరాసే సమయం వచ్చింది

### ధర్మరక్షణ కోసం చివరి శ్వాస వరకు పోరాడుతూనే ఉంటా..
### మీ తీర్పు కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోంది
### ప్రతి ఒక్కరు ఛత్రపతిలా, ఝాన్సీ లక్ష్మిలా బయటకు రండి
### బిజెపిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి
### బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల అవినీతి, అక్రమాల్లో టాప్
### బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్
### వేలాది మంది కార్యకర్తల మధ్య అట్టహాసంగా నామినేషన్ దాఖలు

**కరీంనగర్, నవంబర్ 6 (మనం బ్యూరో):** ధర్మరక్షణ కోసం చివరి శ్వాస దాకా పోరాడుతూనే ఉంటానని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి రక్షకుడిగా ఉంటానన్నారు. కరీంనగర్ చరిత్రను తిరగరాసే సమయం వచ్చిందని, ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీలా, ఝాన్సీ లక్ష్మిబాయిలా బయటకు వచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సోమవారం కరీంనగర్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నిర్వహించిన బైక్ ర్యాలీలో ..మిగతా 2లో



## వ్యవసాయ మార్కెట్ నా శ్వాసలో ఉంది

### నా గుండెల్లో ఉంది
### మంత్రి పువ్వాడ
### మార్కెట్‌ను తరలించే ప్రసక్తే లేదని స్పష్టీకరణ

**ఖమ్మం, నవంబర్ 6 (మనం న్యూస్):** నా శ్వాసలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఉంది.. నా గుండెల్లోనూ ఉందని బిఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరం త్రీ టౌన్‌లోని గ్రెయిన్ మార్కెట్ ..మిగతా 2లో

## ప్రజలంతా ఏకమవ్వాలి



### గడచిన ఐదేళ్ళలో కోడంగల్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు
### కాంగ్రెస్ అభ్యర్థిగా కోడంగల్‌లో నామినేషన్
### కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు
### నరేందర్ రెడ్డి ఐదేళ్లలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని ఎద్దేవా
### కాంగ్రెస్‌ను గెలిపించండి
### కోడంగల్ ప్రజలకు రేవంత్ రెడ్డి సూచన

**కోడంగల్, నవంబర్ 6 (మనం న్యూస్):** కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ ఏకమవ్వాలని, కాంగ్రెస్ పార్టీని భారీమోజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు టిపిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి ఎనుముల రేవంత్ రెడ్డి.. సోమవారం కోడంగల్‌లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి వచ్చిన ఆయన, కోడంగల్‌లో ఏర్పాటు చేసిన జనసభలో ప్రజలనుద్దేశించి మాట్లాడారు. గడిచిన ఐదేళ్ళలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, కోడంగల్ అభివృద్ధి గురించి అసెంబ్లీలో ఏనాడు గొంతు విప్పలేదనీ బిఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డిని ఎద్దేవాచేశారు. కోడంగల్‌ను దత్తత తీసుకున్న బిఆర్ఎస్ నాయకులు కోడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకురాలేదనీ, సిమెంట్ ఫ్యాక్టరీలు నిర్మించలేదనీ, రైల్వే లైను నిర్మించలేదనీ, ఎందుకు సిరిసిల్ల, గజ్వేల్ తరహాలో అభివృద్ధి చేయలేదని తనదైన శైలిలో బిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు గుప్పించారు. గతంలో ..మిగతా 2లో

## తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు

### ఇద్దరి వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదు..
### రెండు పార్టీల మధ్య జరుగుతున్నవి
### కేసీఆర్ అంటేనే భరోసా, భవిష్యత్
### లక్ష్మినర్సింహారావును భారీ మెజారిటీతో గెలిపించండి
### యువ ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్ పిలుపు



**వేములవాడ, నవంబర్ 6 (మనం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చలమెడ లక్ష్మి నరసింహ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర మంత్రి కేటీఆర్ యువకులకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలో నిర్వహించిన యువ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు కేవలం లక్ష్మి నరసింహా రావు కోసం కాదు కేసీఆర్ కోసమన్నారు. కేసీఆర్ అంటేనే భరోసా, భవిష్యత్ అని కొనియాడారు. ఈ ఎన్నికలు ఇద్దరి వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదనీ, రెండు పార్టీల మధ్య జరుగుతున్నవి, ఢిల్లీ దొరలకు, 4.5 కోట్ల తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. తెలంగాణ భవిష్యత్ ఢిల్లీలో కాదు తెలంగాణ గల్లీలో ..మిగతా 2లో




## అక్రమాలకు.. చెక్ పెట్టినందుకేనా..?

### ప్రజలు ఇబ్బంది పడే పనులను సహించని మంత్రి
### స్వలాభంతో పార్టీని వీడిన.. జనమే తనకు ముఖ్యం
### ఎవరేమనుకున్న.. అభివృద్ధి సంక్షేమం ఏజెండానే తన ఆయుధం
### ఓటర్లు గర్వపడేలా 9 సంవత్సరాలు పాలన సాగించా
### గత పాలకులమాదిరిగా అవినీతి అక్రమాలు సహించే ప్రసక్తేలేదు
### 2018 ఎన్నికల అనుభవాలతో... కిందిస్థాయి క్యాడర్‌ను దింపిన గుంటకండ్ల
### హ్యాట్రిక్ విజయం కోసం వ్యూహ రచనలు సిద్ధం చేస్తున్న వైనం
### 'మనం'తో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

వివరాలు.. 7లో

## డబ్బు వైపు ఉంటారా..? ధర్మం వైపు ఉంటారా..?

### బండి సంజయ్ ఓ శక్తి... దున్నపోతులు పోటీ పడలేవు
### గంగులా.. నీ ఓటమి ఖాయమైంది.. తప్పుకుంటే మంచిది
### ఓటుకు 20 వేలు ఇచ్చేందుకు బీఆర్ఎస్ సిద్ధమైంది
### బంపర్ మెజారిటీతో బండి సంజయ్‌ను గెలిపించండి
### గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 6 (మనం న్యూస్):** ధర్మం కోసం, ప్రజల పక్షాన ఉంటూ నిరంతరం పోరాటం చేస్తున్న బండి సంజయ్ పక్షాన ఉంటారా? అవినీతి, అక్రమాలతో వేల కోట్లు సంపాదించి ఓటుకు 20 వేలు పంచేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ అభ్యర్థి పక్షాన ఉంటారా? తేల్చుకోవాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు. బండి సంజయ్ వ్యక్తి కాదని, ఓ శక్తి అని అభివర్ణించారు. అంతటి శక్తితో దున్నపోతులు పోటీ ..మిగతా 2లో




## రాజాసింగ్ రాసిపెట్టుకో..

### నువ్వు కాలు పెట్టడంతో బండి మూడో స్థానానికి పడిపోయారు
### అహంకారపూరిత వ్యాఖ్యలతో ఓట్లు పడవు
### మేం అభివృద్ధి చేశాం.. ఓట్లు అడుగుతున్నాం...
### కరీంనగర్‌లో ఉన్న రోడ్లు.. గోషామహల్‌లో ఒక్కటైనా ఉందా..?
### మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్, నవంబర్ 6 (మనం బ్యూరో):** రాజాసింగ్ రాసిపెట్టుకో.. నువ్వు కరీంనగర్‌లో కాలుపెట్టడంతో బండి సంజయ్‌కి మూడో స్థానం ఖరారైంది. నిన్న మొన్నటి వరకు రెండో స్థానంలో ఉంటారనుకున్నాం.. నీ ప్రభావంతో ఆ స్థానం కూడా కోల్పోయారు.. అహంకారపూరిత వ్యాఖ్యలతో ఓట్లు పడవన్న విషయం గ్రహిస్తే మంచిది.. రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకునే మీ కుట్రలు ఒక సాగవు.. మేం కరీంనగర్‌లో అన్ని విధాలా అభివృద్ధి చేశాం.. ఇప్పుడు ఓట్లు అడుగుతున్నాం... కరీంనగర్‌లో ఉన్న ..మిగతా 2లో

## వయ్యారి భామ ఆగడాలకు అంతే లేదు

### గోళ్లపాడు ఛానల్ ఆధునీకరణ పనుల్లో అవినీతి



### గెలిచిన నెల రోజుల్లోనే మున్నేరు కరకట్ట పనులు ప్రారంభిస్తాం
### ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2

## మంచిమాట

నీవు బ్రతికుండేది కేవలం
ఈ రోజు మాత్రమే అన్నట్లు..
నీ కర్తవ్యాన్ని నిర్వహించు
ఫలితాన్ని మాత్రం
భగవంతునికి వదిలివేయి
అప్పుడు ప్రపంచంలోని
ఏ బాధా మీ దరి చేరదు !!

శుభోదయం

## తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొస్తాం



### అవినీతిలో ఆకాశానికి ఎదిగిన బీఆర్ఎస్ ప్రభుత్వం
### ప్రజల సంపద దోపిడీ కాకుండా కాపలా కాస్తాం
### సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క

2

## వయ్యారి భామ ఆగడాలకు అంతే లేదు

ఖమ్మం, నవంబర్ 6 (మనం బ్యూరో): ఖమ్మంలో 'వయ్యారి బామ' ఆగడాలకు అంతులేకుండా పోయిందని, తన హయాంలో డెబ్బై కోట్ల రూపాయల అంచనా వ్యయంతో గోళ్లపాడు ఛానల్ పనులు ప్రారంభిస్తే దాన్ని నూట డెబ్బై కోట్లకు అంచనాలు పెంచుకుని వంద కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆ అవినీతిలో ఎవరి వాటా ఎంతో త్వరలోనే బయటకు వస్తుందన్నారు. సోమవారం ఉదయం స్థానిక 46, 47, 48 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక బొక్కలగడ్డ ప్రాంతం పేద ప్రజలు నివసించే ప్రాంతమని, సంవత్సరానికి ఒకసారి వచ్చే మున్నేరు వరదల వల్ల అస్తి, ప్రాణ నష్టాలు జరుగుతున్నాయని తెలిపారు. ఓట్ల కోసం ఎన్నికల నోటిఫికేషన్‌కి ఒక్కరోజు ముందు మంత్రి హడావిడిగా శంకుస్థాపన చేసి చేతులు దులుపుకున్నాడని, ప్రజల రక్షణ కోసం ఎన్నో ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తాను గెలిచిన నెలరోజుల్లోనే నిర్మాణ పనులను ప్రారంభం చేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా తాను ఖమ్మం ఎమ్మెల్యేగా వున్నపుడు నిర్మించిన సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని కేవలం నాహయాంలో నిర్మాణం పూర్తయ్యిందనే దుగ్ధతో పది సంవత్సరాల పాటు దాన్ని ప్రారంభం చేయకుండా సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టే దుర్మార్గపు రాజకీయం చేస్తున్నాడని పేర్కొన్నారు. డబ్బులు ఇచ్చో, బెదిరించో నువ్వు రాజకీయాలు చేయాలనుకుంటే ప్రజలే నీకు సరైన బుద్ధి చెబుతారని, నన్ను రాజకీయంగా ఎదుర్కునే దమ్ములేక సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడం ఎంత వరకు సమంజసమని పువ్వాడను ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని అడ్డంకులు తొలగించి అండర్‌గ్రౌండ్ బ్రిడ్జిని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్, యర్రం బాల గంగాధర్ తిలక్, బాణాల లక్ష్మన్, బొజెడ్ల సత్యనారాయణ, షేక్ రజ్జి, నాలం సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ రాసిపెట్టుకో..

(మొదటిపేజీ తరువాయి)

రోడ్లు గోషామహల్‌లో ఒక్కటైనా ఉందా..? నిరూపించు అంటూ మంత్రి గంగుల కమలాకర్ సవాల్ విసిరారు. సోమవారం మంత్రి నివాసంలో మీడియాతో మాట్లాడుతూ రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు. రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు అహంకారపూరితంగా, అసంబద్ధంగా ఉన్నాయన్నారు. ఓట్లు అడిగే పద్ధతి ఇది కాదని, బిజెపి చేసిన అభివృద్ధి ఏంటో వివరిస్తూ ఓట్లు అడగాలని హితవు పలికారు. బిసి నాయకుడైన బండి సంజయ్‌ని బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే రాజాసింగ్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. బండి సంజయ్‌కు ఇష్టం లేకపోయినా టికెట్ ఇచ్చి బలిపశువును చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అవాకులు, చెవాకులు పేలుతోన్న రాజాసింగ్‌ను బిజెపి ఎందుకు పక్కన పెట్టిందో మొదట వివరించాలన్నారు. రాబోయే ఎన్నికల ఫలితాల్లో బండి సంజయ్‌తో పాటు రాజాసింగ్ ఘోర పరాజయాన్ని చవిచూడనున్నారని గంగుల జోస్యం చెప్పారు.

## వ్యవసాయ మార్కెట్ నా శ్వాసలో ఉంది

(మొదటిపేజీ తరువాయి)

నందు పువ్వాడ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, కార్మికులు, వ్యాపారులను కలిసి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వారు మాట్లాడారు.. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఇక్కడే ఉంటుందని, కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఒక మహనుభావుడు ఇక్కడ నుండి మార్కెట్‌ను మద్దులపల్లికి తరలించాలని తీవ్ర ప్రయత్నం చేసిన దరిమిలా దానికి అడ్డుకట్ట వేశామన్నారు. నేను ఇక్కడ ఉన్నన్ని రోజులు ఇక్కడి నుండి మార్కెట్ తరలి వెళ్లదని స్పష్టం చేశారు. ఈ మార్కెట్ నా గుండెకాయ లాంటిదని, తనలో నుండి వేరు చేయడం కష్టం అన్నారు. నేను ఈ మార్కెట్ ఎప్పుడూ ఇక్కడే ఉంటామని, ఎక్కడికి పోమని తెలిపారు. నేను ఇక్కడే చదువు కున్న, ఇక్కడే పెరిగినా.. మీ మధ్యనే తిరిగిన నన్ను ఆదరించాలని కోరారు. నాపై నమ్మకంతో రెండు పర్యాయాలు నన్ను గెలిపించారని, ఈ సారి కూడా అదే ప్రేమ చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణ మూర్తి, వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శి చిన్నికృష్ణా రావు, మెంతుల శ్రీశైలం, ఏఎంసి చైర్మన్ దోరేపల్లి శ్వేత, వేములపల్లి వెంకన్న, ఉప్పల రావు, కార్పొరేటర్ పసుమర్తి రాం మోహన్, నున్నా మాధవరావు, దేవత అనిల్, ఏడ్లపల్లి సతీష్, మాటేటి నాగేశ్వర రావు, తదితరులు ఉన్నారు.

## అధికారంలోకి వస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

గరిడేపల్లి, మఠంపల్లి మండల కేంద్రాల్లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులతో, బూత్‌స్థాయి కన్వీనర్లతో నిర్వహించిన సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ అబద్ధపు ఆచరణ కానీ హామీలను ప్రజలు నమ్మరన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తన అనుచరులతో భూకబ్జాలకు, అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులే సైదిరెడ్డి అవినీతిని విభేధిస్తూ అన్ని మండలాల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గరిడేపల్లి, మఠంపల్లి మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, భూక్య మంజూనాయక్, ముఖ్యనాయకులు, బూత్‌కన్వీనర్లు పాల్గొన్నారు.





# ఆనాటి చరిత్ర.. నేటి చరిత్ర మీ కళ్లముందే

(మొదటిపేజీ తరువాయి)

ఎక్కడివారు అక్కడ పులిబిడ్డల్లాగా కొట్లాడితే అప్పుడు దిగొచ్చి ప్రకనట చేశారు. మళ్లీ బ్రహ్మాండంగా కొట్లాడితే చిట్టచివరి దశలో తెలంగాణ ఇచ్చారు. ఇందతా చరిత్ర ఆలోచించాలి అని కేసీఆర్ సూచించారు. ఆనాటి ఉమ్మడి పాలమూరు జిల్లా నాయకులు నీళ్ల గురించి కొట్లాడలేదు. రఘువీరారెడ్డి వస్తే అనంతపురం దాకా నీళ్లు తీసుకువెళ్లమని మంగళ హారతులు పట్టారు. వాళ్లచరిత్ర ఏందో మీకు తెలుసు. కృష్ణమోహన్ రెడ్డి ఏం చేసిండో.. ఆ చరిత్ర మీ ముందే ఉంది. గతంలో నెట్టెంపాడు కింద 20 వేల ఎకరాలు పారలేదు. ఇవాళ లక్ష 60 వేల ఎకరాలు పారుతుంది. రేలంపాడు రిజర్వాయర్ పెద్దగా చేసి నీళ్లు తీసుకుపోతే గద్వాల పచ్చబడ్డది. గట్టు మండలానికి నీళ్లు కావాలని గట్టు ఎత్తిపోతల పథకం కూడా తెచ్చాం. పనులు జోరుగా జరుగుతున్నాయి. జిల్లా కేంద్రం చేసుకున్నాం. కలెక్టరేట్ కట్టుకున్నాం. అన్నిరకాలుగా గద్వాల అభివృద్ధి చెందింది. కృష్ణమోహన్ రెడ్డిని దీవించాలని కోరుతున్నాను. గద్వాలలో మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ వచ్చింది. 300 పడకల ఆస్పత్రి నిర్మాణం జరుగుతోంది. సెంట్రల్ లైటింగ్ చేసుకున్నాం. కొత్త బస్టాండ్ చేసుకున్నాం. జూరాల వద్ద అద్భుతమైన గార్డెన్ చేసే కార్యక్రమాలు జరుగుతున్నాయి. పేదల సంక్షేమం చేశాం అని కేసీఆర్ తెలిపారు. ఈ నియోజకవర్గంలో వాల్మీకి బోయ సోదరులు ఉంటారు. ఆంధ్రాలో ఎస్టీలు, మన వద్ద బీసీలు, రెండు సార్లు అసెంబ్లీలో తీర్మానం చేసి పంపాం. మోదీ ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు. బహుషా యుద్ధం చేయాల్సి వస్తదేమో. వాల్మికి బోయల కొంపముంచింది.. ఏపీ మొదటి సీఎం నీలం సంజీవరెడ్డి. వాళ్లను ఆంధ్రాలో ఎస్టీలు పెట్టి, ఇక్కడ బీసీల కింద పెట్టింది. ఈ చరిత్ర కూడా తెలుసుకుని, ఆలోచించి ఓటేయాలని కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు అంటూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రతిపక్షాలపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని ప్రజలను కోరారు. సభలో సీఎం మాట్లాడుతూ.. 'ప్రపంచంలో ఉండే అష్టాదశ శక్తి పీఠాల్లో మన జోగులాంబ తల్లి దేవాలయం ఓ శక్తిపీఠం. అందుకే జిల్లాకు జోగులాంబ గద్వాల జిల్లా అని పేరుపెట్టుకున్నాం. జిల్లా పేరు అనుకున్నప్పుడల్లా అమ్మవారిని స్మరించుకున్నట్లు అవుతుందని ఆ పేరు పెట్టుకున్నాం. గద్వాల చరిత్ర చాలా గొప్పది. ఈ గద్వాల ఊరుపేరే బయటి ప్రపంచంలో మాట్లాడితే విద్వత్ గద్వాల అని మాట్లాడేది. ప్రసిద్ధిగాంచిన తిరుపతి వెంకటకవులను ఈ సంస్థానంలో సన్మానించిన ఘనత చరిత్ర ఉన్నది గద్వాల. ఇంత వరకు బాగేనే ఉంది. గద్వాలను గబ్బుపట్టించిన గబ్బుపట్టించిన గబ్బునాయాళ్లు ఎవరు? సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. నేను ఒక్కటే మనవి చేస్తున్నా. ఎలక్షన్లు వస్తయ్ పోతయ్. ఎట్ల 30 తారీఖున ఓట్లు పడుతయ్ ఎవరో ఒకరు గెలవాలి. ఇది జరిగేదే. మూడు పార్టీల నుంచి ముగ్గురు నిలబడుతరు. ఇంకా ఎవరైనా ఇండిపెండెంట్‌గా ఉంటరు కావొచ్చు. బీఆర్ఎస్ తరపున మన కృష్ణమోహన్‌రెడ్డి ఉన్నడు. కాంగ్రెస్‌కు ఎవరో ఒకాయన ఉంటడు. బీజేపీకి ఎవరో ఒకరు వస్తరు. ఇక్కడ నిలబడ్డ అభ్యర్థుల గుణం, గణం చూడాలి. ఎలాంటి వ్యక్తులు, మంచేంది.. చెడేంది అన్నది చూడాలి. అన్నింటికన్నా ముఖ్యంగా పార్టీలు ఉన్నయ్. కృష్ణమోహన్‌రెడ్డి వెనుక బీఆర్ఎస్ పార్టీ ఉన్నది. కాంగ్రెస్ అభ్యర్థి వెనుక కాంగ్రెస్ ఉంటుంది. బీజేపీ అభ్యర్థి వెనుక బీజేపీ ఉంటది' అన్నారు. ఆ పార్టీల చరిత్రను ప్రజలు చూడాలి. ప్రజాస్వామ్యంలో ఆ పరిణితి, విచక్షణా జ్ఞానం ఓటర్లకు రావాలి. ఆ పార్టీ నడవడిక ఎలాంటిది ? రైతుల గురించి ఏం చేస్తారు ? పేద ప్రజల గురించి ఏం చేస్తారు ? ఏం ఆలోచన చేస్తారు ? రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకుపోయేందుకు ఏం వ్యూహాలు చేస్తారు ? అనే ఆలోచన చేయాలి. పార్టీల చరిత్రలన్నీ మీ ముందున్నయ్. కాంగ్రెస్ పార్టీ ఎన్ని దశాబ్దాలు పరిపాలించిందో మీకు చెప్పాల్సిన అవసరం లేదు.బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల పాలన ఎలా ఉందో.. ఈ పార్టీ ఎందుకు పుట్టిందో మీకు తెలుసని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

# తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

ఉండాలన్నారు. సేవ చేసే వ్యక్తిగా ముందుకు వస్తున్న లక్ష్మణ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలనీ పిలుపునిచ్చారు. చల్మెడను భారీ మెజారిటీతో గెలిపిస్తే, వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వచ్చి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారనీ, ఢిల్లీ దొరల తెలంగాణ కావాలో, 4.5కోట్ల ప్రజల తెలంగాణ కావాలో ఆలోచించండి అన్నారు. కాంగ్రెస్ నాయకులు చేసిన అన్యాయాలకు వ్యతిరేకంగానే తెలంగాణ ఉద్యమం మొదలైందనీ, తెలంగాణ ఎవరో ఇచ్చింది కాదు, ఎంతో మంది ఉద్యమకారులు బలిదానాలు చేసుకొని, త్యాగాలు చేస్తే తప్పనిసరి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటించింది తప్పితే, తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అనే విషయాన్నీ గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ భవిష్యత్‌కు భరోసా కల్పించే నాయకుడు సీఎం కేసీఆర్, అలాంటి నాయకుడు గెలిస్తేనే భవిష్యత్ తెలంగాణ గల్లీలలో ఉంటుందనీ, లేదంటే ఢిల్లీ దొరలకు గులాం అనాల్సిందన్నారు. లక్ష్మి నరసింహారావు అన్ని విధాలుగా బాగుండి, సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వస్తున్నాడు తప్పితే, గుడిని, గుడిలో శివలింగాన్ని మింగాలని రావడం లేదన్నారు. లక్ష్మణ్ అన్నను భారీ మెజారిటీతో గెలిపిస్తే వేములవాడ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటాననీ మంత్రి కేటీఆర్ అన్నారు.

**తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ కేటీఆర్ : ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ**

తమ యువ నాయకుడు కేటీఆర్ కేవలం వ్యక్తి కాదనీ, తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ అని చల్మెడ అన్నారు.యువకుల భవిష్యత్ బాగుండాలని, ప్రపంచంలోని చాలా దేశాలు తిరిగి పెట్టుబడులు తీసుకువచ్చి ఈనాడు ఐటికి కేరాఫ్ అడ్రస్‌గా హైదరాబాద్‌ను మార్చిన ఘనత కేటీఆర్‌కు దక్కుతుందన్నారు. కేటీఆర్ వంటి నాయకుడు తమ దగ్గర లేడని చాలా దేశాల ప్రజలు చర్చించుకుంటున్నారనీ, కాంగ్రెస్‌లో 11మంది ముఖ్యమంత్రులు అనుకుంటూ, కుర్చీ కొరకు కోట్లాడుకుంటున్నారనీ మండిపడ్డారు. కానీ మాకు ఒకే ఒక్క నాయకుడు సీఎం కేసీఆర్. యువకులు గర్జించే సమయం అసన్నమైంది.. ఒక్కసారి ఆలోచించి మోసపోయి గోసపడొద్దన్నారు. ప్రపంచాన్ని మార్చే శక్తి యువతలో ఉందినీ, ఇప్పటికే రాష్ట్రం ఏర్పాటైన తర్వాత 1.60లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. 88వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వచ్చాయి. ఒక్కసారి అవకాశం ఇవ్వండి వచ్చే 5ఏండ్లలో ఎవరు ఊహించని రీతిలో వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తాననీ హామీ ఇచ్చారు.ఈ సమ్మేళనంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి, విద్యార్థి జేఏసీ నాయకులు మందాల భాస్కర్, దరువు ఎల్లన్న, జడ్పీ చైర్ పర్సన్ అరుణ-రాఘవ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, సీనియర్ నాయకుడు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్,ఈర్లపల్లి రాజులతో పాటు ఆయా మండలాల యువజన, విద్యార్థి విభాగం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో పాటు సుమారు20వేల మంది విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజలంతా ఏకమవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉమ్మడి మహబూబ్ నగర్ ఎంపీగా తరపున తెరాస పోటీచేసిన కేసీఆర్‌ను ఇక్కడి ప్రజలు భారీమెజార్టీతో గెలిపిస్తే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామనీ, ఏర్పడిన తెలంగాణలో పదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న కేసీఆర్ కోడంగల్‌లో తనపై పోటీ చేసి గెలవాలని విసిరిన సవాల్‌ను స్వీకరించలేకపోయాడనీ కేసీఆర్‌ను దుయ్యబట్టారు. తనపై గత ఎన్నికల్లో గెలిచిన నరేందర్ రెడ్డి కోస్గిలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయలేదని, కోస్గిలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయలేదనీ, బొంరాస్ పేట్ దౌల్తాబాద్ మండలాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్‌కు ఓటేయాలనీ, అన్ని గ్రామాల్లో ప్రజలంతా ఏకమవ్వాలని, విడిపోతే చీలిపోతామనీ, ప్రజలంతా ఏకమయ్యి కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈఎన్నికల్లో తనను గెలిపిస్తే గెలిచిన రెండేళ్ళలో కోడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకువచ్చి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తానని, సిమెంట్ ప్యాక్టరీ నిర్మించి, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ పూర్తి చేస్తానని, కోస్గిలో మహిళా డిగ్రీ కళాశాల కట్టించి మహిళలు ఉన్నతవిద్యలు చదువుకోడానికి ప్రోత్సహిస్తానని, బిఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసి విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. తాను గెలిచిన ఏడాదిలోపు మహబూబ్ నగర్ చించోలి జాతీయ రహదారి నిర్మాణం పూర్తిచేస్తానని, దౌల్తాబాద్, బొంరాస్ పేట్ మండలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలు నిర్మిస్తానన్నారు.. ప్రతితండాలో సింగిల్ టీచర్ పాఠశాలలు మళ్ళీ ప్రారంభిస్తామన్నారు. అనంతరం అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీగా వెళ్లి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, నందారం ప్రశాంత్, జగదీశ్వర్ రెడ్డి, ముద్దప్ప దేశ్‌ముఖ్, ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా ప్రభుత్వాన్ని తీసుకొస్తాం

ఎర్రుపాలెం, నవంబర్ 6 (మనం న్యూస్): అవినీతిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆకాశానికి ఎదిగిపోయిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. ప్రజల సంపదని దోపిడి చేసిన అత్యంత అవినీతి పరులు బిఆర్ఎస్ పాలకులని మండిపడ్డారు. ఎర్రుపాలెం మండలంలోని రామన్నపాలెం, ఇనగాలి, మూలుగుమడు, సకినావీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు, ప్రేగళ్ల పాడు, ఎర్రుపాలెం, ఎర్రుపాలెం ఎస్సీ కాలనీ, తెల్ల పాలెం గ్రామాల్లో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో ఆయన మాట్లాడుతూ ప్రజల సంపదను బిఆర్ఎస్ దోపిడీ చేసినందు వల్లే.. పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో గెలవాల్సింది దొరలు కాదని, గెలవాల్సింది ప్రజలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పీపుల్స్ గవర్నమెంట్ తీసుకువస్తుందన్నారు. దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. బిఆర్ఎస్ పాలకుల అవినీతి దోపిడి వల్లనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్ర సంపద ప్రజలందరికి పంచాలన్నదే రాహుల్ రాహుల్ గాంధీ ధ్యేయంగా పనిచేస్తున్నారని వివరించారు.ప్రజల సంపద ప్రజలకు చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అందరి ప్రభుత్వంగా ఉంటుందని, సంపదను ప్రజలందరికీ పంచుతుందన్నారు. దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటుపడుతుందని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర రాబడి, బడ్జెట్‌పై ఆర్థిక లెక్కలు తెలిసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి రాష్ట్రంలో పుష్కలంగా ఆర్థిక సంపద ఉందని, పాలకుల ఆర్థిక దోపిడిని ఆరికడితే చాలు... వాటిని అమలు చేయడం పెద్ద కష్టం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి, దోపిడీకి తావులేదని, చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇళ్లు, ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. రైతులకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలే, సబ్సిడీ ఎరువులు ఇవ్వలే, మద్దతు ధర ఇవ్వలే, మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇవ్వలే, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే తొమ్మిది రకాల నిత్యవసర సరుకులకు మంగళం పాడిందని దుయ్యబట్టారు. అమ్మహస్తం పథకం అటక ఎక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నికల్లో మహిళలు బుద్ధి చెప్పాలని కోరారు .మహిళలు పెళ్లీడు వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన రెండు లక్షల పదహారువేల రూపాయల బంగారు తల్లి పథకాన్ని చంపేసి బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తెచ్చి లక్ష రూపాయలు మాత్రమే ఇవ్వడం దౌర్భాగ్యమన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల హామీలను అర్హత కలిగిన ప్రతి ఇంటికి అమలు చేస్తామని చెప్పారు. 6 గ్యారంటీల అమల్లో ఎలాంటి పక్షపాతం ఉండదు. కాంగ్రెస్‌కి కుంచిత మనస్తత్వం లేదు. అన్ని పార్టీల వారికి ఇస్తామని, కాంగ్రెస్ అందరి ప్రభుత్వముగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## బిల్లుల ఆమోదంలో జాప్యం..

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. బిల్లుల ఆమోదంలో జాప్యంపై దాఖలైన కేసుపై సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. 'బిల్లుల విషయాలు సుప్రీంకోర్టు వద్దకు రాకముందే గవర్నర్లు చర్యలు తీసుకోవాలి. గవర్నర్లు అలా వ్యవహరించినప్పుడే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయి. గవర్నర్లకు ఆత్మ పరిశీలన అవసరం. అలాగే వారు ఎన్నికైన ప్రజాప్రతినిధులు కాదన్న విషయం వారు తెలుసుకోవాలి' అని ధర్మాసనం పేర్కొంది. పెండింగ్ బిల్లులపై పంజాబ్ గవర్నర్ పురోహిత్ తీసుకున్న చర్యలకు సంబంధించిన తాజా పరిస్థితిపై నివేదికను నవంబర్ 10 నాటికి సమర్పించాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను సుప్రీంకోర్టు ఆదేశించింది. అప్పటి వరకు విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఇదిలా ఉంటే... ముఖ్యమంత్రి భగవంత్ మాన్ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వానికి ఆ రాష్ట్ర గవర్నర్ పురోహిత్ మధ్య ఇటీవలి కాలంలో విబేధాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన 27 బిల్లుల్లో 22 బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలిపారు. కానీ... అక్టోబరు 20న నాల్గవ బడ్జెట్ ప్రత్యేక సమావేశాల్లో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన మూడు ద్రవ్య బిల్లులకు మాత్రం ఆమోదం తెలుపలేదు. మూడు ద్రవ్య బిల్లులకు ఆమోదించకుండా అక్టోబరు 19న పంజాబ్ ముఖ్యమంత్రికి గవర్నర్ లేఖ రాశారు. బడ్జెట్ సమావేశాలను పొడిగించడమనేది అక్రమం, చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టేముందు ప్రతిపాదిత చట్టాలన్నింటినీ మెర్పి పరిశీలిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 20, 21న రెండు రోజులపాటు జరగాల్సిన బడ్జెట్ పొడిగింపు సమావేశాలను పంజాబ్ ప్రభుత్వం కుదించింది. గవర్నర్ ఆమోదించని వాటిలో పంజాబ్ ఆర్థిక, బడ్జెట్ నిర్వహణ (సవరణ) బిల్లు 2023, పంజాబ్ వస్తు సేవల పన్ను (సవరణ) బిల్లు 2023, ఇండియన్ స్టాంప్ (పంజాబ్ సవరణ) బిల్లు 2023 బిల్లులు ఉన్నాయి వీటి ఆమోదంపైనే పంజాబ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే నవంబర్ 1న పురోహిత్ మూడు ద్రవ్య బిల్లులలో రెండింటికి ఆమోదం తెలిపారు. ద్రవ్య బిల్లులు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలంటే అందుకు గవర్నర్ ఆమోదం తప్పనిసరి అన్న విషయం తెలిసిందే.



## కరీంనగర్ చరిత్రను తిరగరాసే సమయం వచ్చింది

(మొదటిపేజీ తరువాయి)

గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.మనోహర్ రెడ్డి, ధర్మపురి అసెంబ్లీ అభ్యర్థి ఎస్.కుమార్, చీకోటి ప్రవీణ్ కుమార్ తదతరులతో కలిసి బండి సంజయ్ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో కేసీఆర్ నియంత పాలనకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా తిరిగానని, హిందూ ఓట్ బ్యాంకును ఏకం చేసి, అన్ని ఎన్నికల్లో బీజేపీకి విజయపరంపర కొనసాగించినామన్నారు. చాలా పార్టీలు హిందూ సమాజాన్ని చులకన చేస్తే తనలో కసి పెరిగి, ధర్మంపై కక్ష కట్టిన వాళ్ల సంగతి చూడాలనుకున్నానన్నారు. 80శాతం ప్రజలను ఓటు బ్యాంకుగా మార్చడమే లక్ష్యంగా పనిచేసిన. 150 రోజులు పాదయాత్ర చేశానన్నారు. రైతుల కోసం కాళ్లు చేతులు విరిగినా లెక్క చేయలేదని, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేస్తే నిరుద్యోగుల కోసం పోరాడి జైలుకు పోయానని, 317 జీవో పేరుతో ఉద్యోగులను చెట్టుకొకరిని పుట్టకొకరిని చేస్తే వాళ్ల పక్షాన జైలుకు పోయాయని గుర్తు చేశారు. రజాకార్ల పాలన నుండి ప్రజలను రక్షించేందుకు తాను పోరాడుతుంటే మతతత్వ ముద్ర వేస్తున్నారని బండి వ్యాఖ్యానించారు. ఎంపీగా గెలిపిస్తే ఏం చేశానని కొందరు తనపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. మూడేళ్లలో 8వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చినట్లు, స్మార్ట్ సిటీ నిధులు కేంద్రానివేనని, రేషన్ బియ్యం సహా పల్లెల్లో, మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రానివేనన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సివిల్ సప్లయి మంత్రిగా ఉన్న గంగుల కమలాకర్ ఒక్కటంటే ఒక్క కొత్త రేషన్ కార్డు ఇచ్చాడా? ఎంతమందికి ఇండ్లు ఇచ్చారో చెప్పాలని బండి సవాల్ విసిరారు. ఎటు చూసినా అవినీతి, అక్రమాలేనని చివరకు కేంద్రం నుండి నిధులు తీసుకొస్తే కమీషన్లతో డబ్బులు దండుకున్నాడని ఆరోపించారు. అనంతరం వేలాది మంది కార్యకర్తలతో నగరంలో ర్యాలీ నిర్వహించిన సంజయ్ రెండు సెట్లు నామినేషన్‌లు సమర్పించారు.

## డబ్బు వైపు ఉంటారా..? ధర్మం వైపు ఉంటారా..?

(మొదటిపేజీ తరువాయి)

పడలేవని సెటైర్లు వేశారు. బండి సంజయ్ నామినేషన్ సందర్భంగా ఈరోజు ఎన్టీఆర్ చౌరస్తా నుండి వేలాది మంది యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సందర్భంగా బండి సంజయ్‌తో రాజాసింగ్ ప్రసంగించారు. కరీంనగర్‌లో పెద్దన్న బండి సంజయ్ నామినేషన్ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందన్నారు. మీరు ఇక్కడి నుండే సంజయన్నను ఎంపీ చేసి పార్లమెంట్‌కు పంపారు.. ఇప్పుడు అసెంబ్లీకి పంపుతారని భావిస్తున్నానన్నారు. సీఎం కేసీఆర్‌ను గద్దె దించేందుకు బండి సంజయ్ కంకణం కట్టుకుని 15 వందల కిలోమీటర్లు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఇక్కడి ఎమ్మెల్యేకు ఏది చేతగాదు.. బండి సంజయన్న పోటీ చేస్తున్నడని తెలియగానే దారుస్సలాం పోయి సలాం చేసిండని విమర్శించారు. గంగుల కమలాకర్ ఓటమి ఖాయమైందని, ఈ నియోజకవర్గం నుండి తప్పుకుంటే గంగులకే మంచిదని రాజాసింగ్ హితవు పలికారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా బండి సంజయ్ గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. గంగుల అవినీతికి అంతులేకుండా పోయిందని, గుడి, బడి, గ్రానైట్ సహా ఎందులో చూసినా అవినీతే చోటుచేసుకుందని ఆరోపించారు. కరీంనగర్ ఓటర్లకు దండం పెట్టి కోరుతున్నా.. మీకు డబ్బు ముఖ్యమా? ధర్మం ముఖ్యమా? ఆలోచించాలి, ధర్మంవైపు నిలబడ్డ బండి సంజయన్నను గెలిపించండి అని విజ్ఞప్తి చేశారు. ఓటుకు 20 వేలు ఇచ్చేందుకు గంగుల సిద్ధమైండు. ఆ డబ్బుతో 5 ఏళ్లు బతకగలరా? ఆలోచించండి. ఒవైసీ.. కరీంనగర్‌లో ఎంఐఎం అభ్యర్థిని పోటీ చేయించే దమ్ముందా అని, ఆయనకు చేతగాక ఇంకో వ్యక్తికి మద్దతిస్తున్నారని వ్యాఖ్యానించారు. ట్రిపుల్ తలాఖ్ తెచ్చి ముస్లిం మహిళల గర్వపడేలా చేసిన బిజెపికి మద్ధతివ్వాలని కోరారు.

# పెద్దపల్లి జిల్లాలో సీఎం కేసీఆర్ పర్యటన

- పెద్దపల్లి, మంథనిలలో కేసీఆర్ బహిరంగ సభ
- ప్రజాఆశ్వీరాద సభను విజయవంతం చేయాలని పిలుపు

పెద్దపల్లి, నవంబర్ 06, (మనంప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలలో సీఎం కేసీఆర్ పర్యటన నేపథ్యంలో మంథని, పెద్దపల్లిలో విజయ వంతం చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సోమవారం పిలుపునిచ్చారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మధ్యాహ్నం 3=00 గంటలకు, మంథని గోదావరిఖని రోడ్డులోనిగల మైదానంలో మధ్యాహ్నం 2=00గంటలకు కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ హాజరై సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు.



**సీఎం పర్యటనతోనైనా కార్యకర్తల్లో జోష్ పెరిగేనా...!?**

గత కొద్ది రోజుల నుండి బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రముఖ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇతర ద్వితీయ శ్రేణి నాయకులు అందరూ కూడా పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో, బీఎస్పీ పార్టీలోకి వలసలు పోయిన నేపథ్యం ఇక్కడ బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బగా చెప్పవచ్చు..! అయితే ఈపరిణామాలకు పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి నియంత పోకడ వ్యవహారాలతో క్యాడర్ పక్కపార్టీల వైపు



మొగ్గుచూపడానికి కారణంగా ఇక్కడ చర్చ జరుగుతోంది. క్యాడర్ కాపాడుకోవాలని..క్యాడర్‌ను ఎల్లవేళలా కలుపుకొని పోవాలని బీఆర్ఎస్ అధిష్టానం అయిన కేసీఆర్, కేటీఆర్ పదే పదే చెప్తున్నా ఇక్కడా దాసరి మాత్రం అందుకు బిన్నంగా వ్యవహరిస్తున్నాడని క్యాడర్ ప్రధాన సెంటర్లలో చర్చించుకోవడం కనిపిస్తోంది. మంగళవారం పెద్దపల్లిలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభతోనైనా క్యాడర్‌లో జోష్ పెరిగేనా..!? నియోజకవర్గంలో ప్రజల్లో జోరుగా చర్చ సాగుతోంది.

## రామగుండంలో అవినీతి రహిత పాలన అందిస్తా

- ప్రజల విజయమే నా విజయం
- రామగుండం స్వతంత్ర అభ్యర్థి సత్యనారాయణ

గోదావరిఖని, నవంబర్ 06, (మనం న్యూస్): రామగుండం నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందిస్తానని రామగుండం స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణ అన్నారు .సోమవారం 42,48 డివిజన్ లలోని కళ్యాణ్ నగర్,మేదర్ బస్తీ, అడ్డగుట్టపల్లిలో సోమారపు సత్యనారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో, కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తీసుకొచ్చి రామగుండంను అభివృద్ధి చేసే సత్తా తనకు మాత్రమే ఉందని అన్నారు. ప్రస్తుత పారకవర్గం నిర్లక్ష్యం వలన కళ్యాణ్ నగర్‌లోని రోడ్లు ఎంత అధ్వాన పరిస్థితులో ఉన్నాయని, వ్యాపారస్తులకు, ప్రజలకు ఇబ్బందికరంగా మారాయని ఆరోపించారు. తను అధికారంలో ఉన్నప్పుడు ఈ కళ్యాణ్ నగర్, లక్ష్మి నగర్‌ల రోడ్లను వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేశానని, సెంట్రల్ లైటింగ్ సిస్టం, వాహనాలకు పార్కింగ్ సదుపాయం కల్పించానని తద్వారా మీ వ్యాపార అభివృద్ధి చెందిందని తెలిపారు. అలాగే 24 గంటల ఫిల్టర్ వాటరు మీకు అందించానని,రాష్ట్రంలో ఎ



క్కడలేని విధంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేశానని, ఎక్కడ కూడా అపరిశుభ్రత వాతావరణం లేకుండా పూర్తి చేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో సోమారపు అరుణ్ కుమార్, లావణ్య,మాజీ మేయర్ రాజమణి,కుసుమ,హేమలత,గోషిక సత్యం, మెరుగు శ్యామ్, వెంకటలక్ష్మి, రాజ్, శ్రీనివాస్, శంకరయ్య, రవి, శివకుమార్, మల్లేశం, సంపత్, కమలాకర్, కెహేవ్, రాజకుమార్, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, కోదాటి ప్రవీణ్, వడ్లూరి రవి, వీరన్న, బిక్షపతి, చంద్రశేఖర్ గౌడ్, సురేష్, రాయాలింగు తదితరులు పాల్గొన్నారు.

## లారీలకు టాక్సీ మాఫీ చేసిన ఘనత కేసీఆర్‌ది

- లారీ యాజమానుల సంఘానికి ఎల్లప్పుడూ అండగా నిలిచాం
- బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్



గోదావరిఖని, నవంబర్ 06, (మనం న్యూస్): రాష్ట్రంలోని లారీలకు టాక్సీ మాఫి చేసిన ఘనత సిఎం కేసీఆర్ దని, లారీ యాజమానుల సంఘానికి తాము ఎల్లప్పుడూ అండగా నిలిచామని, ఎన్నికల్లో లారీ యాజమానుల సంఘం సభ్యులంతా తమకు అండగా నిలిచి రెండవ సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని రామగుండం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం గంగానగర్‌లోని స్వాగత్ గార్డెన్స్‌లో లారీ యాజమానుల సంఘం సభ్యులతో జరిగిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని లారీలకు ఆర్ఎఫ్సిఎల్‌లో మెదటగా లోడింగ్ అవకాశం కల్పించామన్నారు. వకిల్ పల్లి మైన్ 7 ఎల్ఇపికు మన నియోజకవర్గంలో లెనప్పటికి మంత్రి, ఎంపీలతో మాట్లాడి లోడింగ్ అవకాశం కల్పించామన్నారు. రామగుండం నియోజకవర్గంలో దుర్మార్గమైన రాజకీయాలకు ప్రతిపక్షాలు తెరలేపాయనీ, సోషల్ మీడియా వెదికగా దుర్మార్గమైన అసత్య ప్రచారాలు చెస్తు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలను పన్నుతున్నరని ఆరోపించారు. రామగుండం నియోజకవర్గం తాము గెలిచిన త్వరాత ప్రజల కోసం మెడికల్ కళాశాల తీసుకువచ్చామని, కరోనా కష్ట కాలంలో ప్రజలకు ధైర్యంగా నిలిచామన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పోరేటర్లు దాతు శ్రీనివాస్, బాల రాజ్ కుమార్, లారి ఆసోసియోషన్ అధ్యక్షుడు సుధకార్ రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, మునిందర్, దామోదర్ రెడ్డి, అడ్డాల రామస్వామి, వెగోళపు శ్రీనివాస్, కాల్వ శ్రీనివాస్, తోట వేణు, ముప్పిడి సత్యప్రసాద్, జహిద్ పాషా, బొబ్బిలి సతీశ్, వెంకటేష్, అయులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల పర్యవేక్షణ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలి

- సామాజిక మాధ్యమాలో విద్వేష ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యాలు అపోహల వ్యాప్తిని అరికట్టాలి
- సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం పరిశీలన
- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లి, నవంబర్ 06, (మనం ప్రతినిధి): సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో కట్టుదిట్టంగా ఎన్నికల పర్యవేక్షణ విధులు నిర్వహించాలని, వచ్చే ప్రతి ఫిర్యాదు నమోదు చేసుకుని వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమీకృత ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, సమన్వయంతో తమ విధులను నిర్వహించాలని అన్నారు. సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో ఏర్పాటు చేసిన 1950టోల్ ఫ్రీ నెంబర్ కాల్ సెంటర్, సీ విజల్, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ రిజిస్టర్‌లను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రతి ఫిర్యాదు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో కుల, మతాల



ను రెచ్చగొట్టే వాఖ్యాలు, విద్వేషాలను, రెచ్చగొట్టే ప్రసంగాలు, ఎన్నికల నిర్వహణకు సంబంధించి అపోహలను, వదంతులు ఎవరైనా వ్యాప్తి చేస్తే వెంటనే సదరు పోస్టలను డౌన్ లోడ్ చేసుకొని సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.రవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేరాజ్ మహమూద్, సర్వేల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, డిప్యూటీ తహాశీల్దార్ ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, సోషల్ మీడియా ఇంచార్జి నరహరి, జమున, ప్రచార సహాయకులు జగన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి కళాశాలలో... ఇన్నోవేషన్ యూజింగ్ ఆర్డినో




తిమ్మాపూర్, నవంబర్ 06, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సోమ వారం ఈసిఈ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ యూజింగ్ ఆర్డినో' అనే అంశం పై గెస్ట్ లెక్చరర్ గా సెన్సార్ మల్లేశం విద్యార్థులకు ఉపన్యాసం, కెరీర్ గైడెన్స్ ఇచ్చారు. ఇందులో భాగంగా ఆర్డినో ప్రాముఖ్యతను వివరిస్తూ, వివిధ రకాలైన సెన్సార్స్, డీసీమోటార్స్, ఎల్సిడి, డిస్ప్లే, బజర్ ఎలా అనుసం ధానం చేయాలో వివరించారు. అలాగే ఆర్డినో ప్రోగ్రా మింగ్, కోడింగ్ విధానం, అప్లోడ్ ఆర్డినో ఐడిఈ సాఫ్ట్వేర్‌లో ఎలా చేయాలో తెలిపారు. అలాగే టింకార్ కార్డ్ సహాయంతో ఆన్లైన్లో సిమ్యులేషన్‌లో బేసిక్ ఎల్ఈడి బ్లిల్కింగ్ ప్రోగ్రామ్‌లను వివరిస్తూ, విద్యార్థులు తమ నైపుణ్యాలను, సృజనాత్మక తను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డా. గంధ్ర శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డా. డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సి పాల్ డా. సిహెచ్. శ్రీనివాస్, ఈసిఈ విభాగాధిపతి డా.ఎ. వెంకట్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, తది తరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే నోట్లో మట్టే... మళ్లీ అంధకారం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



తిమ్మాపూర్, నవంబర్ 06, (మనం న్యూస్): మానకొండూర్ నియోజకవర్గంలోని బెజ్జంకి మండలంలోని తోటపల్లి, వీరాపూర్, లక్ష్మీపూర్, తదితర గ్రామాల్లో సోమవారం రాత్రి వరకు కొనసాగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు గ్రామ గ్రామాన డప్పు-చప్పుళ్లతో ఊరేగింపుగా బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికిన ప్రజలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ అప్పుడు తెలంగాణ రాష్ట్రంలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఒక్క చాన్స్ అనే పేరుతో ప్రజల్లోకి ఏ ముఖం పెట్టు కుని వస్తున్నారని, కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే రైతుల నోట్లో మట్టి కొడతారని. అరవై ఏళ్ల కాలంలో చేయని అభివృద్ధి ఇప్పుడు ఏం చేస్తారని కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ మళ్లీ అంధకారంలోకి వెలుతుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. అరవై ఏళ్ల కాలంలో కాంగ్రెస్ చేయని అభివృద్ధి ని కేసీఆర్ పదేళ్ల కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చేసి నిరూపించారని పేర్కొన్నారు.

**- రసమయి సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీ చేరికలు..**

లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన దాదాపు 60 మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వా నించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారం



శంకరపట్నం, నవంబర్ 06, (మనం న్యూస్): శంకరపట్నం మండలం తాడికల్, కేశవపట్నం, చింతగుట్ట, ఎరడపల్లి, కన్నాపూర్, గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ఉమ్మెత్తల సరోజన, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట మహిపాల్, వైస్ ఎంపీపీ పులికోట రమేష్, కమిటీ ఉపాధ్యక్షులు చౌడమల్ల వీరస్వామి, సర్పంచ్ల పురం అధ్యక్షులు సంజీవ రెడ్డి, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటీసీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరాట్ కోహ్లీల సెంచరీ కొడుతం : కేటీఆర్

కరీంనగర్, నవంబర్ 06, (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు చొక్కరపు రాము మరియు వైకాపా శ్రేణులు కేటీఆర్ అధ్వర్యంలోలో బరాసలో చేరారు, మరియు అనేక మంది యువకులు వివిధ పార్టీ ల నుంచి వచ్చి చేరారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ఎవరు ఎన్ని మాటలు చెప్పినా వినకుండా మనస్పూర్తిగా పనిచేయాలని పార్టీ శ్రేణులను కోరారు, మిమ్మల్ని నమ్మి నేను రాష్ట్రవ్యాప్త ప్రచారం చేస్తున్న అని అన్నారు తెలంగాణలో మళ్లీ అధికారంలోకి రావాలంటే తప్పని సరిగా అన్ని ప్రాంతాలలో నా అవసరం వుంటుంది అని అన్నారు, కష్టపడి సంపాదించుకున్న తెలంగాణ ను కాంగ్రెస్ బీజేపీ చేతుల్లో పెట్టవద్దు అని అన్నారు, సిరి సిల్లలోకి పారచుట్ నాయకులు వస్తున్నారని వారి పట్ల జాగ్రత్త గా ఉండాలని హెచ్చరించారు నిన్ననే కోహ్లీ ప్రపంచ కప్ లో సెంచరీ చేశాడని మనము కూడా సెంచరీ చేయాలని పార్టీ శ్రేణులకు తెలియచేశారు. పార్టీలో కొంత మంది అసంతృప్తితో వున్నారని కొందరు గులుగుతు వున్నారని అయినప్పటికీ గులుగుడు గులుగుడే కార్‌పై గుద్దుడు గుద్దుడే అన్నాడు, ఇంట్లో అన్నాక గొడవలు సహజంగా జరుగుతాయని, అదే విధంగా పార్టీలో కూడా చిన్న చిన్న గొడవలు సహజం అని అన్నారు, ఎంత కోపం వున్న మళ్ళీ అందరం కలసి పోవాల్సిందే అని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జింథం చక్రపాణి కొండురి రవీందర్ రావు, చీటీ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు

## యాష్ పౌండ్ కార్మికులను కలిసిన రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 06, (మనం న్యూస్): కుందనపల్లి యాష్‌పౌండ్‌లోని కార్మికులను సోమవారం రామగుండం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు బూడిద దోపిడిచేసి ఉపాధి లేకుండా చేసారని ఆరోపించారు. బి పవర్ హౌజ్ ను మూసివేసేందుకు బిఆర్ఎస్ నా యకులు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. ఎన్ని కుట్రలు చేసిన పోరాడైన కాపాడుకుంటామన్నారు. రామగుండం పా రిశ్రామిక ప్రాంతం అభివృద్ధి కోసం ఒక్క అవకాశం కల్పించి, చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు

## సోనియా ఇచ్చిన తెలంగాణ దొరల పాలైంది

- మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు
- ఇందారం నుంచి చెన్నూర్ వరకు కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ



మంచిర్యాల, నవంబర్ 06, (మనం న్యూస్): ఎందరో బలిదానాలతో చలించిన సోనియా గాంధీ తెలంగాణాను ఇస్తే, అది కాస్తా దొరల పాలు అయిందని మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు వ్యాఖ్యానించారు. సోమవారం చెన్నూర్ నియోజక వర్గ పార్టీ అభ్యర్థి గడ్డం వివేక్ వెంకట స్వామి గెలుపు కోసం జైపూర్ మండలం ఇందారం క్రాస్ రోడ్డు నుంచి చెన్నూర్ వరకు కాంగ్రెస్ పార్టీ వాహనాల ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ అభివృద్ధి పేరుతొ ఇక్కడ దోచుకున్నారని వారిని తరమాల్సిన సమయం వచ్చిందన్నారు. అవినీతి, అహంకారం పెరిగి ప్రజలను పట్టించుకోవడమే మానేశారన్నారు. అవినీతి పెరిగిపోయిందని, ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం, తర్వాత పట్టించుకోక పోవడం కేసిఆర్‌కు మామూలు విషయం అన్నారు. తెలంగాణ బాగు పడుతుందని, భవిష్యత్తు బాగుంటుందని, ఉపాధి, ఉద్యోగాలు, విద్య,వైద్యం అందుతుందని అనుకున్నమని అవేమి జరుగడం లేదని, కేసిఆర్‌కు కుటుంబ అభివృద్ధే తప్ప ప్రజలను మర్చిపోయాడని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని కోరారు. ఈ బైక్ ర్యాలీలో అభ్యర్థి గడ్డం వివేక్ వెంకట స్వామి తో పాటు ఇతర సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

- రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్సింగ్
- కాంగ్రెస్ పార్టీలో చేరిన కాంట్రాక్ట్ కార్మికులు



గోదావరిఖని, నవంబర్ 06, (మనం న్యూస్): రామగుండం ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం ఒసిపి 3 ఆర్వోఆర్ కంపిని కంట్రాక్ట్ కార్మికులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ స్థానికులకు ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు పోరాటం చేస్తున్నానన్నారు. నో బిహరి. నో బహరి. అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని, కూలీ పని అయిన స్థానికులకే ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని బిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని ఆరోపించారు. కాంట్రాక్టు కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. చివరి శ్వాస వరకు ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తానని అన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి నాకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటా ప్రచారం

శంకరపట్నం, నవంబర్ 06, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి ఆరెపల్లి మోహన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శంకరపట్నం మండలం కొత్తగట్టులో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు సుధగొని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు ఇంద్రాసెనారెడ్డి, వార్డు సభ్యులు మాడ చొక్కారెడ్డి, బూత్ అధ్యక్షులు పైడిపల్లి సదానందం, రామగిరి సంపత్ కోరెం అదిరెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు నునే కొండల్ రెడ్డి, ఓబిసి మోర్చ మండల ఉపధ్యక్షులు మడ్డి సంతోష్, గొల్లిపల్లి శ్రీనివాస్, అంబాల సురేశ్, కోడూరి నరేష్, మొరే సమ్మయ్య, కతారమల్ల సంజీవ్, మడుగుల వెంకట్ రెడ్డి, క్యదరి పెండ్దం కుమారాస్వామి, బోడా అనిల్, హరి ప్రిథంరెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవద్దు
- జిల్లాలో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు
- జిల్లా వ్యాప్తంగా కేంద్రాలు ప్రారంభించేందుకు చర్యలు
- పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్

మంథని, నవంబర్ 06, మనం న్యూస్ : మంథని మండలంలోని మంథని, ఎక్లాస్‌పూర్ మార్కెట్ యార్డ్‌లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం



కొనుగోలు కేంద్రాలను సోమవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్‌లాల్ మాట్లాడుతూ జిల్లాలో 305 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని,ఇప్పటికే 57 ప్రారంభించామని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం నాటికి జిల్లా వ్యాప్తంగా పూర్తిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందు కు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. రైతులు తమ ధాన్యం మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని కనీస మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ అన్నారు. కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ-రకానికి 2203 రూ.కమాన్ రకం ధాన్యానికి 2,183 రూ.1 క్వింటాలుకి నిర్ణయించబడిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిజెవైం జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్



వేములవాడ, నవంబర్ 6, (మనం న్యూస్) : భారతీయ జనతా పార్టీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి సతీష్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ సతీష్ కు కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం సతీష్ మాటాడుతూ గత 20 సంవత్సరాలుగా వేములవాడలో బిజెపి పార్టీ బలోపేతానికి యెనలేని సేవలు అందించాననీ పేర్కొన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే నాయకులకు సరైన గుర్తింపు లేదని అవేదన వ్యక్తం చేశారు.ఈ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజల బతుకులు మారుతాయన్నారు.ప్రజల నాయకుడు వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల కోసమే ప్రజల వద్దకు వచ్చే నాయకులకు ప్రజలు ఓట్ల రూపంలో గట్టిగా బుద్ధి చెప్పాలనీ తెలిపారు

## శ్రీధర్‌బాబు వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు



మంథని, నవంబర్ 06,మనం న్యూస్ : మంథని మండలంలోని ఎక్లాస్‌పూర్ చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పాల్గొనడానికి వెలుతున్నా మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు వాహనాన్ని సోమవారం పోలీసులు ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. వాహన తనిఖీకి పూర్తిగా శ్రీధర్‌బాబు సహకరించారు. ఆయన వెంట మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో పలువురి చేరిక



ధర్మపురి, నవంబర్ 06, మనం న్యూస్ : మండల కేంద్రంలోని నియోజకవర్గ కేంద్రమైన ధర్మపురి పట్టణంలో ఆదివారం పలువురు మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి కొప్పుల ఈశ్వర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తోట్ల వాడకు చెందిన నరెడ్ల విక్రమ్,నరెడ్ల సాయి,మాడురి మధు,రెంటం నితిన్, కటకం నితిన్, జీవన్, బండారి,చిన్ని,ఎండి రిజ్వాన్,పవన్‌లతో పాటు పలువురు చేరారు.

## ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలుగా అచ్చే జ్యోతి



ముత్తారం, నవంబర్ 06, మనం న్యూస్ : ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యాయురాలుగా ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన,అచ్చే జ్యోతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల మహిళా అధ్యక్షురాలు గోవిందుల పద్మ తెలిపారు. ఏఐసీసీ కార్యదర్శి మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకకున్నట్లు ఆమె తెలిపారు. ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు సదానందంకు మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీకి మహిళా మండల అధ్యక్షురాలు గోవింద్ పద్మ ఆనంద్‌కి కృతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నా వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## సీతంపల్లెలో కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి

- సీతంపల్లె సర్పంచ్ అభివృద్ధి జరగలేదనడం అవివేకం
- సీతంపల్లె ఉపసర్పంచ్ జక్కుల ఓదెలు



ముత్తారం, నవంబర్ 06, మనం న్యూస్ : మండలంలోని సీతంపల్లి గ్రామ సర్పంచ్ పులిపాక నాగేష్ నిన్నటి వరకు టిఆర్ఎస్ పార్టీ ఉండి పుట్ట మదన్న ఇచ్చిన ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత అస్సలు అభివృద్ధి జరగలేదనటం అతని అభివేకానికే నిదర్శనమని సీతంపల్లె సర్పంచు జక్కుల ఓదెలు అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్లో సోమవారం విలేకరుల సీతంపల్లె ఉపసర్పంచ్ జక్కుల ఓదెలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుంచి పులిపాక నాగేష్ ఒక్కడే టిఆర్ఎస్ పార్టీలో చేరాడు. అప్పుడు కూడా అతనితో ఎవరు రాలేదన్నారు. ఇప్పుడు కూడా అతనితో 200 మంది వెళ్లారని ఆనడం సిగ్గుచేటు అన్నారు. అతను ఒక్కడే వెళ్లాడని అతనితో ఉన్న వాళ్ళందరూ కాంగ్రెస్ కార్యకర్తలేనని అన్నారు. సీతంపల్లెలో అభివృద్ధి జరగలేదు అని ప్రచారం చేస్తున్న సర్పంచ్ పులిపసాక నాగేష్ నిద్రమత్తులో ఉన్నాడన్నారు. నిద్ర మత్తులో నుంచి తేలుకొని డెబిట్ పెట్టుకొని కూర్చుందామని సవాల్ విసిరారు. అభివృద్ధి జరిగింది అని ఆనడానికి నిదర్శనం సిమెంటు రోడ్లు డ్రైనేజీలు ప్రకృతి వనాలు అభివృద్ధికి నిదర్శనం కాదా అని అన్నారు. దళిత బంధు నుంచి మొదలుకొని గృహలక్ష్మి బీసీ బంధు వరకు కూడా మండలంలో కొంతమందికి వచ్చాయని అన్నారు. ఎలక్షన్ కోడ్ రావడంతో పథకాలన్నీ ఆగిపోయాయని అన్నారు. రాబోయే ఎలక్షన్‌లో పుట్ట మధన్నను,భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు కూరాకుల సమ్మయ్య, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు రా పెల్లి మల్లేష్,గ్రామయూత్ అధ్యక్షుడు లక్కేపురం నరేష్,వార్డు మెంబర్లు మామిడి సంపత్,బోయిని శ్రీనివాస్, ఈదునూరి సమ్మయ్య, లింగం సారమ్మ,కూరాకుల పద్మ,జక్కుల సునీత, ఎస్సీ సెల్ మండల ప్రచార కార్యదర్శి లింగం రాజు,నాయకులు లింగం పోచమ్మ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురాకుల ఓదెలు,కో ఆప్షన్ నెంబర్ లింగం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలోనే రైతులకు లబ్ది

- కాంగ్రెస్ మ్యానిఫెస్టోతో రైతులు,నిరుపేదలకు లబ్ధి
- కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు
- తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్,దుద్దిల్ల శ్రీధర్‌బాబు



మంథని, నవంబర్ 06, మనం న్యూస్ : మంథని మండలంలోని ఖానాపూర్, గాజులపల్లి గ్రామాలకు చెందిన మాజీ ఎంపీపీ నారమల్ల లక్ష్మీరాజం, మాజీ సర్పంచ్ అనుగుల కుమారస్వామి,కాటారం మండలం మేడిపల్లి మాజీ ఎంపిటిసి మల్లయ్యలతో 100 మందికి పైగా బిఆర్ఎస్ నాయకులు సోమవారం కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్,మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ఎంతో భరోసా నిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా పథకం కింద 15 వేల రూ.కౌలు రైతులకు 12వ వేల రూ.గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, ఇందిరమ్మ ఇంటి పథకం నిర్మాణానికి 5 లక్షల రూ.మహిళలకు ప్రతినెల మహాలక్ష్మి పథకం 2500 రూ.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూ.గ్యాస్ సిలింగర్ లాంటి పథకాలను ప్రజలకు అందజేయడం జరుగుతుందన్నారు. కేసీఆర్ పాలనపై ప్రజలకు విరక్తి కలిగిందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో ప్రజలకు మంచి రోజులు రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- మంథనిలో మారుతున్న సమీకరణాలు
- రోజు రోజుకు పెరుగుతున్న గులాబీదళం



మంథని, నవంబర్ 06, మనం న్యూస్: బిఆర్ఎస్ పార్టీలో రోజురోజుకు చేరికల పర్వం కొనసాగుతునే ఉంది. కాంగ్రెస్ బిజేపిలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందగా బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. మంథని నియోజవర్గంలోని తూర్పు మండలాతో పాటు రామగిరి, కమాన్‌పూర్, మహాదేవపూర్, కాటారం, ముత్తారం మండలాలకు చెందిన పలువురు బిఆర్ఎస్ గూటికి చేరుతుండటంతో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. గత వారం రోజులుగా తూర్పు ప్రాంతంలోనే కాంగ్రెస్ కు కంచుకోటగా నిలిచే కాటారం మండలం నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయి. దీంతో రోజు రోజుకు మంథని నియోజకవర్గంలో గులాబీ సైన్యం పెరిగిపోతుంది.మంథని పట్టణంలోని రాజగృహాలో పలు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ గూటికి చేరారు. అదేవిధంగా భూపాలపల్లి జిల్లా బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతితో పాటు సుమారు వంద మంది ఆయన అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ లోకి రావడం జరిగిందని,సేవ చేసే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కు అండగా నిలిచి గెలుపు కోసం పనిచేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

## ప్రధాన అభ్యర్థులు సొంత ఎజెండా ప్రకటించాలి

- మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి




మంథని, నవంబర్ 06, మనం న్యూస్ : పోటీ చేసే అభ్యర్థులు మంథని అభివృద్ధిపై ప్రణాళిక విడుదల చేయాలని మంథనిలో జరిగిన విలేకరుల సమావేశంలో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండేల మారుతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని శాసనసభ ఎన్నికల్లో ఫోటీ చేసే అభ్యర్థులు మంథని అభివృద్ధి గురించి ఎన్నికల ప్రణాళిక విడుదల చేయాలని కోరారు. మంథని ప్రాంత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారో వెల్లడించాలన్నారు. భవిష్యత్తులో మంథని అభివృద్ధికి ఏమి చేస్తారో ఓటర్లకు స్పష్టం చేయాలన్నారు. గతంలో రామగుండం నుంచి మణుగూరు వరకు రైల్వే లైన్ ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదని కాజీపేట నుండి భూపాల్‌పల్లి, చత్తీస్‌గడ్ రైల్వే లైన్ సర్వే జరుగుతున్నదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మంథని ప్రాంతం రైల్వే కొరకు చర్యలపై వివరించాలన్నారు. మంథని,మాహాదేవ్‌లో పీజీ కేంద్రం గురించి ఎన్నికల ప్రణాళికలో స్పష్టం చేయాలనీ ఈ సందర్భంగా ఆయన కోరారు.

## నామినేషన్ దాఖలు చేసిన చంద్రుపట్ల సునీల్‌రెడ్డి

మంథని, నవంబర్ 06, మనం న్యూస్ : మంథని బిజెపి పార్టీ ఎమ్మె ల్యే అభ్యర్థిగా సోమవారం చంద్రుపట్ల సునీల్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సునీల్‌రెడ్డి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ముందు గా మంథని పట్టణములోని బిక్షేశ్వరస్వామి ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించి మంథని రిటర్నింగ్ అధికారి




కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రామిరెడ్డితో కలిసి నామినేషన్ దాఖలు చేశారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు రాజు



వేములవాడ, నవంబర్ 6, (మన న్యూస్): వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు ప్రధాన అనుచరుడు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుల్కం రాజు, కో-ఆప్షన్ మెంబర్ శ్రీలక్ష్మిలు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ వారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాజు దంపతులు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మడ లక్ష్మి నరసింహ రావు తీరు నచ్చక పార్టీ రాజీనామా చేసినట్లు తెలిపారు. గెలువక ముందే పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తల పైన ఒక నియంతలా వ్యవహరిస్తున్నాడని అవేదన వ్యక్తం చేశారు. వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ గెలవడం కష్టమని తేల్చి చెప్పారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్ భారీ మెజారిటీతో విజయం సాధించబోతున్నారని పేర్కొన్నారు. ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ అన్ని రంగాల్లో అభివృద్ధి సాదిస్తుందనే నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆలోచించి చేతి గుర్తు పైన ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సతీష్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య



చిగురుమామిడి, నవంబర్ 6, (మనం న్యూస్): బిఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ చిగురుమామిడి మండల శాఖ అధ్యక్షులు మామిడి అంజయ్య పిలుపునిచ్చారు. సతీష్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ సోమవారం మండలంలోని ఉల్లంపల్లి గ్రామంలో అంజయ్య ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కారు గుర్తుపైన ఓటు వేసి సతీష్‌కుమార్‌కు గ్రామం నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. గతంలో కూడా ఈ గ్రామం బిఆర్ఎస్ కు భారీ మెజారిటీని ఇచ్చింది అని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్ల కళ అయిన సుందరగిరి-ఉల్లంపల్లి గ్రామాల మధ్య రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని, అది సకాలంలో పూర్తి కావాలంటే సతీష్‌కుమార్‌ను గెలిపించుకుంటేనే సాధ్యం అవుతుందన్నారు. ఈ గ్రామానికి సంబందించి ఎన్నో మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత ఎమ్మెల్యేదన్నారు. మన సంక్షేమం, మన అభివృద్ధి ని దృష్టిలో పెట్టుకుని ఎవ్వరెన్ని చెప్పిన నమ్మకుండా కేవలం కారు గుర్తుపైనే ఓటు వేయాలని ఓటర్లని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు రావుల వెంకన్న,సర్పంచ్ చెప్యాల మమత శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొత్త కైలాసం,మండల పార్టీ మాజీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, విద్యార్థి విభాగం అధ్యక్షులు కొత్త మధు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పత్తేమ్ రవీందర్,మహిళా అధ్యక్షులు శ్యామకూరి అంజలి, కార్యకర్తలు కోల వెంకటస్వామి, కోల సాయిలు, కోల కొమురయ్య, జెరిపోతుల సింగారయ్య,పోచయ్య, చోటేమియా, ఫకీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మూడవ రోజు ఒక నామినేషన్




'సిర్పూర్ టి నవంబర్ 06 (మనం న్యూస్)సిర్పూర్(టీ) శాసనసభ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా మూడవ రోజు సోమవారం ఒక నామీనేషన్ ధాఖలు అయినట్లు సిర్పూర్( టి) రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ తెలిపారు. సిర్పూర్(టీ) ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజేపి పార్టీ నుండి పాల్వాయి హరీష్ బాబు తరపున సిర్పూర్ టి జడ్పీటిసి నీరటి రేఖ మొదటి నామీనేషన్ సెట్టు ధాఖలు చేశారు. దీంతో సిర్పూర్(టీ) నియోజవర్గం నుండి ఇప్పటి వరకు నామీనేషన్లు రెండుకు చేరుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి రావి శ్రీనివాస్, బిజేపి నుండి పాల్వాయి హరీష్బాబులు నామీనేషన్లు ధాఖలు చేశారు.

## శబరిమలై యాత్రకు ప్రత్యేక బస్సు సౌకర్యం

- టిఎస్ఆర్టీసి హుస్నాబాద్ డిపో మేనేజర్

చిగురుమామిడి, నవంబర్ 6, (మనం న్యూస్): అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలై వెళ్లే భక్తులకు హుస్నాబాద్ డిపో ద్వారా ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నట్లు డిపో మేనేజర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భక్తుల ప్రయాణాన్ని దృష్టిలో పెట్టుకొని స్వాములు ఇబ్బంది పడకుండా ప్రయాణం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్టు తెలిపారు. అద్దె ప్రతిపాదికన ఈ బస్సులు ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. లగ్జరీ బస్సులలో ఎల్ఈడి టీవీతో పాటు సెల్ చార్జింగ్ అలాగే పుష్ బ్యాక్ సీట్ అలాంటి సదుపాయాలు ఉన్నాయన్నారు. వీటితోపాటు గురు స్వాములకు, మణికంఠ స్వాములకు ఇద్దరు చొప్పున వారికి సహాయకులుగా ఒక్కరు ఉచిత ప్రయాణం చేయడానికి అనుమతులున్నాయని తెలిపారు. ఒకటి కంటే ఎక్కువ బస్సులను బుక్ చేసిన స్వాములకు 300 రూపాయలు చొప్పున కమిషన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు అదే దారిలో ఉన్న పుణ్యక్షేత్రాలను దర్శించుకోవచ్చని చెప్పారు ఆర్టీసీ ప్రవేశపెట్టిన ఈ సదా అవకాశాన్ని అయ్యప్ప స్వాములు వినియోగించుకోవాలని కోరారు

# కేసిఆర్‌కు మతిభ్రమించింది

- కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు
- అందె మారుతి బాపూజి



మెట్‌పల్లి, నవంబర్ 06, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు మతి భ్రమించి మాట్లాడుతున్నారని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతి బాపూజి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రతిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన బహిరంగ సభలో కేసిఆర్ మాట్లాడుతూ దేశంలో జాతీయ పార్టీలకు స్థానం లేదని ప్రజలు ప్రాంతీయ పార్టీలకు అచరిస్తారని అన్నారని, కేసిఆర్ తన పార్టీ ని టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ అని భారత రాష్ట్ర సమితి జాతీయ పార్టీ అని ప్రకటించుకున్నారని మహారాష్ట్ర కూడా స్థానిక సంస్థలకు జరిగిన ఎన్నికల్లో వ్యక్తునలు పోటీలో పెట్టిన విషయాన్ని కేసిఆర్ మర్చిపోయారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జ్ఞాపకశక్తి పూర్తిగా నశించిందని ఇలాంటి ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే రాష్ట్రంలో పరిపాలన ఇప్పటకే గాడి తప్పింది ముందు ముందు రానున్న రోజులు ప్రజలకు చాలా ఇబ్బందులు అవుతాయని అందె మారుతి బాపూజి అన్నారు. కేసిఆర్ కు మతిమరుపు ఉన్నదని ఆయనకు ఏది గుర్తుండడం లేదని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్క పౌరుడు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావలసిందిగా మారుతీ బాపూజి కోరారు.

# అడ్లూరికి 10 వేల విరాళం అందించిన చిన్నారి

- కాంగ్రెస్ గెలవాలని ఆకాంక్ష



వెల్గటూర్, నవంబర్ 06, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ గెలవాలనే సంల్పంతో చిన్నారి ప్రనవి 10 వేల రూపాయల విరాళాన్ని ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మన్ కుమార్ కు అందజేసి తన ఉదారత చాటుకుంది. ఈ సన్నివేశం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆకట్టుకుంది. సోమవారం ఎన్నికల్లో గెలవాలనే సంకల్పంతో ఎన్నికల ప్రచారం కోసం కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్ కూతురు ప్రణవి 10 వేల రూపాయలను విరాళం అందించగా అడ్లూరి లక్ష్మన్ కుమార్ చిన్నారని దగ్గరికి తీసుకుని అభినందించారు.

# జాతీయ సైన్స్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన నవ జ్యోతి పాఠశాల విద్యార్థులు



కోరుట్ల, నవంబర్ 06, (మనం న్యూస్): 31వ జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో రాష్ట్ర స్థాయికి నవ జ్యోతి పాఠశాల విద్యార్థులు ఎన్నికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సుజాత పేర్కొన్నారు. ఈనెల 4న జగిత్యాలలో నిర్వహించిన 31వ జాతీయ సైన్స్‌లో కోరుట్ల పట్టణానికి చెందిన నవజ్యోతి పాఠశాల విద్యార్థులు జి. స్రవంతి, దీక్షిత రాష్ట్ర స్థాయికి ఎంపికైనారని వీరిని డిఈఓ డా.బి జగన్మోహన్ రెడ్డి సైన్స్ ఆఫీసర్ బాజోజి శ్రీనివాస్ సైన్స్ కోఆర్డినేటర్ మత్స్య రాజశేఖర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసామన్నారు. జాతీయ సైన్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్కూల్ ప్రిన్సిపల్ సుజాత సుకుమార కరస్పాండెంట్ అభినందించారు.

# ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి నిరసన సెగ

- గోబ్యాక్ జీవన్ రెడ్డి అంటూ మార్మోగిన నినాదం
- అభివృద్ధి చేయలేదనే ఆగ్రహంతో ఫ్లెక్సీల తొలగింపు



నిజామాబాద్ ప్రతినిధి, నవంబర్ 06, (మనం న్యూస్) : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని లక్కంపల్లి గ్రామంలో అధికార పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. సోమవారం గ్రామానికి ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రచారానికి వస్తున్నారని తెలుసుకొని గ్రామ ప్రజలు తమ గ్రామానికి రావద్దని ఫ్లెక్సీల ప్రదర్శన చేసి గో బ్యాక్ జీవన్ రెడ్డి గో బ్యాక్ జీవన్ రెడ్డి అని నినాదాలతో గ్రామం మార్మోగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సిద్ధులు భూములు కోల్పోయిన బాధితులకు వాటిని తిరిగి ఇప్పిస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చి మోసం చేశారని బాధితులు వాపోయారు. లక్కంపల్లి గ్రామ ప్రజలకు మాట ఇచ్చి మోసం చేసిన ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి గ్రామంలోకి రావాల్సిన అవసరం లేదని టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన ఫ్లెక్సీలు లక్కంపల్లి గ్రామస్తులు చించి వేశారు. నిరసన సెగలు తాకడంతో అక్కడే ఉన్న బిఆర్ఎస్ నాయకుల తో పాటు గ్రామ ప్రజల మధ్య చిచ్చు పెరిగి తోప్పులాటకు దారితీసింది చేసింది.

# పార్టీ మారి తప్పు చేశా

- ఐదేళ్ల రాజకీయ జీవితం వృధా అయింది
- మూర్ఖులు, నీచుల మధ్య జీవితం గడిచింది
- కాంగ్రెస్‌లో చేరికతో కొండంత బలం వచ్చింది
- మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మిడి సమ్మిరెడ్డి



జమ్మికుంట, నవంబర్ 06, (మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ నుంచి మారి తప్పు చేశానని, దాంతో తన ఐదేళ్ల రాజకీయ జీవితం వృధా అయిపోయిందని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యాఖ్యానించారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో నరనరాన ఉత్సాహం వచ్చిందని, కొండంత బలం చేకూరిందన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లు మూర్ఖులు, నీచుల మధ్య జీవితాన్ని గడపవలసిన దురవస్థ ఎదురయిందన్నారు. రాహుల్ గాంధీ 'ఘర్ వాపసి' పిలుపుతో వారం రోజుల క్రితం కాంగ్రెస్‌లోకి రావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరడంతో సొంత ఇంటికి వచ్చిన సంతోషం కలిగిందన్నారు. కొంత మంది బిఆర్ఎస్, బిజెపి నాయకులను నమ్మి మోస పోయామని, అలానే ఐదు సంవత్సరాలు గడిచిపోయానన్నారు. గత రెండు సంవత్సరాలుగా హుజురాబాద్ రాజకీయం దిగజారిపోయిందని, రాజకీయ వ్యవస్థను ఇక్కడున్న నాయకులు భ్రష్టు పట్టించారని విమర్శించారు. సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్తామని, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రణవ్ రాజకీయాల్లోకి రావడం సంతోషమన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రణవ్ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగురి సదయ్య,జిల్లా అధికార ప్రతినిధి యగ్గని శ్రీనివాస్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్రాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ సలీం,మైస మహేందర్, ఇళ్ళందుల శివ,శ్రీకాంత్,ప్రవీణ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంపై యువతకు అసంతృప్తి ఉన్నది నిజమే

- తిరిగి ప్రభుత్వం ఏర్పాటు కాగానే అన్ని సమస్యలు తీరుస్తా
- ఏడాదికో జాబ్ క్యాలెండర్ పెట్టిస్తా
- జిల్లాకో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తా
- నా మీద కోపం ఉన్నా సరే.. బిఆర్ఎస్‌కే ఓటేయండి
- యువ సమ్మేళన సభలో కెటిఆర్



ఎల్లారెడ్డిపేట, నవంబర్ 06, (మనం న్యూస్) : బిఆర్ఎస్ ప్రభుత్వం మీద యువకుల్లో కొంత అసంతృప్తి ఉన్న మాట నిజమే. ఈ ఎన్నికల్లో గెలిచి, ప్రభుత్వం ఏర్పరిచిన అనంతరం ఏడాదికో జాబ్ క్యాలెండర్ పెట్టిస్తా. జిల్లాకో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తా. నాది గ్యారంటీ అని సిరిసిల్ల బిఆర్ఎస్ అభ్యర్థి కెటిఆర్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో నిర్వహించిన యువ సమ్మేళన ఆత్మీయ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, తంగళ్ళపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తమ పార్టీకి కులం లేదు మతం లేదు. అభివృద్ధే కులం, సంక్షేమమే మా మతం అని ప్రకటించారు. తెలంగాణ వచ్చాక ఏం జరిగిందో మానేరు డ్యామ్లను చూస్తేనే అర్థమవుతుందని అన్నారు. మూడు మానేరు డ్యామ్‌లతో ఎండాకాలంలో కూడా వాగులు పారుతున్నాయన్నారు. తనకు జన్మనిచ్చింది కన్నతల్లి అయితే.. రాజకీయంగా జన్మనిచ్చింది మాత్రం సిరిసిల్ల అని గుర్తు చేశారు. ఇప్పటివరకు తాను చేసింది కొంత మాత్రమే అని.. సిరిసిల్ల జిల్లాను దేశంలోనే అగ్రగామిగా చూడాలన్నదే తన కల అని స్పష్టం చేశారు. తాను అసలు సిరిసిల్లకు ఏం చేశానో కాంగ్రెస్ నేతల మాటలను వింటేనే అర్థం అవుతుందన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నిధులన్నీ సిరిసిల్లకే తీసుకువెళ్లానని అంటాడు. అదే లోకల్‌గా ఉండే కాంగ్రెస్ నాయకుడు మాత్రం సిరిసిల్లకు ఏం చేయలేదని మాట్లాడుతాడు.. కనీసం వాళ్లలో వాళ్లకు అయినా స్పష్టత ఉండాలి కదా అంటూ విమర్శలు గుప్పించారు. అసలు కాంగ్రెస్ మొదటి నుంచి ఇంతే. తెలంగాణ విషయంలో అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీనే. తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ అంటూ కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నారు. అసలు సోనియమ్మ మర్యాదగా తెలంగాణను ఇచ్చి ఉంటే ఎంత మంది చనిపోయేవారు కాదు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ మనల్ని చావగొట్టిందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేతలు తెలంగాణలో గెలవడం కోసం కర్ణాటక నుంచి తీస్మార్ ఖాన్ లను దింపుతున్నారని, కర్ణాటక నుండి వచ్చిన డీకే శివకుమార్ తెలంగాణ రైతులకు కనువిప్పు చేశారన్నారు. కాంగ్రెసుకు ఓటేస్తే ఐదు గంటలు కరెంటు ఇస్తామని ప్రకటించడంతో తెలంగాణ రైతులంతా నివ్వెర పోయారని ఎద్దేవా చేశారు. 24 గంటలు కరెంటు కావాలా.. ఐదు గంటలు కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలన్నారు. ఇప్పుడు రాబోయే ప్రభుత్వంలో తాము నాలుగు కొత్త పథకాలను ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించారు. 93 లక్షల మందికి కేసీఆర్ బీమాను అందిస్తామని, దాంతోపాటు 93 లక్షల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇస్తామని గుర్తు చేశారు. సిరిసిల్లలో ఎవరిని నిలబెట్టాలని ఉద్దేశంపై ప్రతిపక్షాలు ఢిల్లీలో మల్లగుల్లాలు పడుతున్నారని. కానీ రాబోయే ఎన్నికల్లో నేనే గెలుస్తానే స్పష్టమైన నమ్మకం ఉందని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వినోద్ కుమార్, రాష్ట్ర నాయకులు చీటీ నర్సింగరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, దరువు ఎల్లన్న, గెల్లు శ్రీనివాస్, జిల్లా యూత్ విభాగం నాయకులు, ఐదు మండలాల యూత్ అధ్యక్షులు, జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు, ఎంపీపీ పిల్లి రేణుక, స్థానిక సర్పంచ్ ఎవరు వెంకట్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి,సింగిల్‌విండోఅధ్యక్షుడు కృష్ణారెడ్డి,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కోటి నవదుర్గ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



కోరుట్ల, నవంబర్ 06, (మనం న్యూస్) : లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యచికిత్స శిబిరం నిర్వహించారు. సోమవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ కుందారపు మహేంధర్-ప్రేమలతల సహకారంతో రేకూర్తి కంటి ఆసుపత్రి చైర్మెన్, వైస్ చైర్మెన్లు అయిన లయన్ కోండా వేణుమూర్తి, లయన్ చిదుర సురేష్ సహకారంతో రేకూర్తి వైద్యులచే మేడిపెల్లి మండలంలో శ్రీ క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఇట్టి క్యాంపు లో 96 మందికి కంటి పరిక్షలు నిర్వహించి వారిలో ఆపరేషన్ కు అవసరమైన 35 మందిని గుర్తించి వారికి కాటరాక్ట్ సర్జరీ చేయుటకు రేకూర్తి హాస్పిటల్ కు క్లబ్ స్వంత బస్సులో రేకూర్తి ఆసుపత్రికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో రెండు క్లబ్‌ల కార్యదర్శిలు కుందారపు మహేంధర్-ప్రేమలత, ట్రెసరర్‌లు కోండబత్తిని క్రిష్ణ రాధిక, జిల్లా నాయకులు గుంటుక చంద్రప్రకాశ్, వడ్డేపల్లి శ్రీనివాసన్, అల్లాడి శోభ క్లబ్ సభ్యులు అల్లాడి ప్రవీణ్, చాప కిషోర్, ఎలిమిల్లా ఉషకిరణ్, పోతని ప్రవీణ్‌కుమార్, పోల రఘు, జక్కని ధనుంజయ్, స్కూల్ యాజమాన్యం కుందారపు జితేంధర్, గ్యాద నాగరాజు, దాసరి గంగాధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి, కవిత దత్తత గ్రామాల్లో అభివృద్ధి లేదు

- పేదలకు ఇండ్లు, వైద్యం, విద్య మా ఆశయం
- బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూరు, నవంబర్ 06, (మనం న్యూస్): ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత దత్తత గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ఆర్మూర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి పైడి రాకేష్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని మానిక్ భండార్, ఆమ్రద్ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ మానిక్ భండార్, ఆమ్రద్ గ్రామాల్లో సరైన రోడ్లు లేక పంచాయతీ భవనాలు లేక ఇబ్బందులు చెందితే అభివృద్ధి జరిగిందని చెప్పడం సిగ్గు చేటన్నారు. జీవన్ రెడ్డి, కవిత దత్తత గ్రామంలో పంచాయతీ భవనం లేకపోవడం వారు చేసిన అభివృద్ధిని తెలియజేస్తుందన్నారు. పేరుకే దత్తత అని మళ్ళీ ఇటు రారు వర్షాలకు రోడ్లు తెగిన ఎమ్మెల్యే ఫోటోలకు పోజులు ఇవ్వడం తప్పాచేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. తనకు ఒక్క అవకాశమిస్తే అభివృద్ధి, సంక్షేమం ఏంటో చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ నాయక్, నాయకులు సంతోష్, ఎంపీటీసీ గోవురి ఒడ్డెన్న,శివాలాల్,రమేష్,మోహన్, లావణ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి బోడ జనార్ధన్

- కెసిఆర్ మందమర్రి సభలో చేరికకు రంగం సిద్ధం



మంచిర్యాల, నవంబర్ 06, (మనం న్యూస్): ఎన్నికల వేళ వివిధ రాజకీయ పార్టీల నాయకులు అందులో సీనియర్ నాయకులు పార్టీలు మారుతూ తమ దారి వెతుక్కు న్టున్నారు. అదే దారిలో మాజీ మంత్రి , ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న బోడ జనార్ధన్ సోమవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఇది ఒకరకంగా కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ అనే చెప్పాలి. ఈ మేరకు పిసిసి ప్రెసిడెంట్ రేవంత రెడ్డికి రాజీనామా పత్రాన్ని పంపించారు. మంగవారం చెన్నూర్ నియోజక వర్గంలోని మందమర్రి పట్టణంలో జరిగే బిఆర్ఎస్ ఆశీర్వాద సభలో అయన కేసిఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్నట్లు ప్రకటించారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు



నిజామాబాద్ అర్బన్, నవంబర్ 06, (మనం న్యూస్): నగరంలోని 33వ డివిజన్‌కు చెందిన దాదాపు రెండు వందల మంది మహిళలు సోమవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ బిగాల వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నాయకులు అంబాదాస్, నవీద్ ఇక్బల్, అబ్దుల్ కుద్దుస్, అక్బర్ హుస్సేన్, బబ్బు, సగ్గి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా గణేష్ బిగాల ఎన్నికల ప్రచారం



నిజామాబాద్ అర్బన్ 06, (మనం న్యూస్): నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి గణేష్ బిగాల సోమవారం నగరంలోని 24 వ డివిజన్ గాయత్రి నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ సమైక్య పాలనలో విధ్వంసానికి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. 2014 ముందు నిజామాబాద్ నగరం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, బిఆర్ఎస్ అధికారం లోకి వచ్చిన తరువాత నిజామాబాద్ నగరం సుందరంగా మార్చామన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా, నిజామాబాద్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ కార్పొరేటర్ యెనుగందుల మురళి, గుజ్జెటి వెంకట నర్సయ్య, ఖిఖ సత్య పాల్, ధర్మపురి, కస్తూరి గంగ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



తిమ్మాపూర్, నవంబర్ 06, (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు సోమవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూర్ నియోజకవర్గ అభ్యర్థి కవ్వంపల్లి సత్యానారాయణ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సింగారెడ్డి, కేతిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి నారాయణరెడ్డి, రాచకొండ మహేందర్, బొబ్బిలి నిఖిల్, కాసం శ్రీనివాస్, వెంకటేష్, శ్రావణ్, తదితరులు పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సీనియర్ నాయకులు గోగురి నరసింహారెడ్డి, దన్నమనేని సురేందర్ రావు, గంకిడి లక్ష్మారెడ్డి, గూడ కమలాకర్, ఎం.ఎ. సమద్, రాచపల్లి దుర్గ ప్రసాద్, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ ప్రభుత్వానికి అండగా ఉండండి

- తెలంగాణకు కెసిఆరే శ్రీరామరక్ష
- కాంగ్రెస్ కపట ప్రేమను ఓటుతో తిప్పి కొట్టండి
- బిఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్



హుజురాబాద్ టౌన్, నవంబర్ 06, (మనం న్యూస్): తెలంగాణ ప్రజలను కన్న బిడ్డల కంటికి రెప్పలా అండగా ఉండి కాపాడుకునే సీఎం కేసీఆర్ కు బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం సిటీ సెంటర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశంలో రాకముందు గ్యాస్ సిలిండర్ ధర 400 ఉండగా నేడు మోడీ రు 1200 చేసి పేదలపై మోయలేని భారం వేశారని అందుకే ప్రతి పేదవారికి భరోసా కల్పించాలని అప్పుడున్న 400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని కేసీఆర్ తలంచి గెలిచిన వెంటనే పదేళ్ల రేటుకి అందించడం జరుగుతుందన్నారు. అలాగే అందరితో సమానంగా నిరుపేదలు కూడా సన్నబియ్యంతో బువ్వ తినాలని ప్రతి తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని 93 లక్షల మంది రేషన్ కార్డుదారులకు సన్న బియ్యంతో పాటు అర్హులైన ప్రతి మహిళకు 3000 చొప్పున అందించడం ప్రతి ఇంటి ఇంటికి ఆరోగ్య బీమా కల్పించడం మహిళలకు ఎంతో ఉపయోగపడే విధంగా పథకాలు చేపడుతున్న కేసిఆర్ కు మహిళా లోకం అండగా ఉండాలన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా వికలాంగులకు 3000 నుండి 6000 వృద్ధులకు వితంతువులకు 2000 నుండి 5 వేలకు పెంచి అందించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. గత ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత ఈటెల హుజురాబాద్ అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని గత ఉప ఎన్నికల్లో మాయమాటలు చెప్పి గెలిచి పట్టించుకోకపోవడంతో టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి తన భుజాన వేసుకొని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారన్నారు. ఈటెల సొంత గ్రామం కమలాపూర్ లోనే వారి కులదైవం పెద్దమ్మ తల్లి గుడి నిర్మించాలని అక్కడి ప్రజలు కోరిన ఎన్నడు పట్టించుకోలేదని కానీ కౌశిక్ రెడ్డి 50 లక్షల రూపాయలు మంజూరు చేసి త్వరలోనే నిర్మించేందుకు పూనుకున్నారన్నారు. గతంలో దళితులకు ఇచ్చిన అసైన్ భూములను సీఎం కేసీఆర్ క్రమబద్ధీకరించి వారికి పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందని అలాంటి సీఎం కేసీఆర్ కు టిఆర్ఎస్ పార్టీకి దళితులు అండగా ఉండాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు అంతేగాక దళిత బంధు పథకం దళితులకు అమలు చేసి పెద్ద ఎత్తున వారు అభివృద్ధి కోసం పాటుపడ్డాడని గుర్తు చేశారు రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా భారీ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి దళిత జాతి ఔన్నత్యాన్ని గౌరవించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కెసిఆర్ కారు గుర్తుకు ఓటేసి ఆయన రుణం తీర్చుకోవాలని దళితులకు పిలుపునిచ్చారు. అలాగే హుజురాబాద్ సింగిల్ విండో అధ్యక్షుడు, టిఆర్ఎస్ నాయకుడు ఎడవెల్లి కొండల్ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఈ ప్రభుత్వము చేయని అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ 9:30 సంవత్సరాలలో చేసి చూపించారని రైతు ప్రభుత్వం గా కొనసాగుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని రైతులు దీవించాలన్నారు. రైతు సంక్షేమానికి పాటుపడిన ప్రభుత్వం దేశంలోనే ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు రైతుల కోసం రైతుబంధు రైతు బీమా కల్పించడమే గాక రైతుబంధును 5వేల నుంచి ఎనిమిది వేలకు పెంచి అందించనున్న ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. 24 గంటల ఉచిత కరెంటు రెండు గంటలకు సాగునీరు పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రైతులు ఆదరించాలని కొండారెడ్డి సూచించారు. కాంగ్రెస్కు ఓటేస్తే మూడు గంటల కరెంటుకు ఓటేసినట్లేనని టిఆర్ఎస్ వస్తే మూడు పంటల పుస్తక రెంట్ సాగునీరు అందుతుందని అలాంటి టిఆర్ఎస్ పార్టీకి సీఎం కేసీఆర్ కు రైతులందరూ అండగా ఉండి మూడోసారి గెలిపించి సీఎంగా చూడాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కన్నెబోయిన శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ తులసి లక్ష్మణమూర్తి, బీఆర్ఎస్ వై నియోజకవర్గ ఇన్చార్జ్ తొగరు శివకుమార్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఎస్ ఇమ్రాన్, కొలిపాక సమ్మయ్య, కాసగోని కిరణ్ కుమార్, దిల్ శ్రీనివాస్, రాజ్ కుమార్, అన్నయ్యలింగం, కేసరి మధు, రామస్వామి, రవీందర్ తదితరులున్నారు.

## తోట శ్రీనివాస్ గెలుపు కోసం సతీమణి ప్రచారం



నస్పూర్, నవంబర్ 06 (మనం న్యూస్) : బిఎస్పీ అభ్యర్థి తోట శ్రీనివాస్ను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి రజిత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం స్థానిక పదవ వార్డులో ఆమె ఇంటింటా ప్రచారం చేసారు. ఏనుగు గుర్తుకు ఓటు వేసి బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## మహిళా అభ్యర్థిగా ఆదరించండి

- బిజెపి అభ్యర్థి శ్రీదేవి



బెల్లంపల్లి, నవంబర్ 06, (మనం న్యూస్): మహిళా అభ్యర్థిగా తనను ఆదరించి, ఘన విజయాన్ని అందించాలని బిజెపి అభ్యర్థి శ్రీదేవి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సోమవారం బెల్లంపల్లిలోని చిన్నబుదే గ్రామంలో గడపగడపకు ఆమె ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ నియోజకవర్గం అన్ని విధాలా ముందంజలో ఉండాలంటే కమలం పువ్వుపై ఓటేసి, తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజులాల్ యాదవ్, పులగం తిరుపతి, పాగిడి చిరంజీవి,నల్లుల సంగీత, గాండ్ల మహేష్, ముదెడ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్యే దివాకర్రావు



నస్పూర్, నవంబర్ 06, (మనం న్యూస్): మంచిర్యాల నియోజక వర్గ ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే దివాకర్ రావు తెలిపారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని అరుణక్క నగర్లో ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, స్థానికంగా చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్ సీడం మహేష్, మాజీ సర్పంచ్ మల్లెత్తుల రాజేంద్రపాణి, టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ రెడ్డి, కుంభం రాజేశ్వర్ రెడ్డి, రాజు, పెట్టం నరేష్, సుంకనపల్లి రమేష్, శేఖర్, సిద్ధం తిరుపతి, బోయిని సమ్మయ్య, బండి తిరుపతి, బొమ్మరం సుధాకర్ రెడ్డి, డాక్టర్ నాగేష్, నాగుల బాపురెడ్డి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- ఆస్తులు కూడా పెట్టుకోవడానికి కాదు
- ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చా
- అవకాశం ఇస్తే యువతకు నైపుణ్యాభివృద్ధి కొరకు పాటు పడతా
- కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్



జమ్మికుంట, నవంబర్ 06, (మనం న్యూస్): రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించినట్లయితే హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ కొత్తపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుమారు 500 మంది యువకులు, మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ప్రణవ్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దాదాపుగా కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. ఇక మిగిలిందల్లా మహిళామణుల ఆశీర్వాదంతో మెజారిటీ పెరగడం ఎంతని లెక్కచేయాల్సి ఉందన్నారు. గెలిచిన అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజులలోపు అమలు చేసి నియోజకవర్గంలోని ప్రతి గడపకు వచ్చి మహిళా మనలో చేతుల్లో పెట్టి మరొక్కసారి ఆశీర్వాదం తీసుకుంటానన్నారు. ఇల్లాలే ఇంటికి దీపమని అలాంటి మహిళా మణులను బిజెపి టిఆర్ఎస్ ప్రభుత్వాలు విస్మరించాయని, కాంగ్రెస్ పార్టీ హయాంలో 350 రూపాయలకు దొరికిన గ్యాస్ సిలిండర్ను ఇప్పుడు కేంద్రంలోని బిజెపి సర్కారు, రాష్ట్రంలోని టీఆర్ఎస్ సర్కారు ఇద్దరు కలిసి ఒకరికొకరు పోటీపడుతూ వెయ్యి రూపాయలకు పైగా చేసి మహిళలకు తీవ్ర ద్రోహం చేశారని ఈ సందర్భంగా ప్రణవ్ బాబు తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో యువతకు నైపుణ్య అభివృద్ధి కోసం ప్రతి మండల కేంద్రంలో లైబ్రరీలు, స్టడీ సెంటర్లను చేసి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పోటీ పరీక్షల్లో ప్రతి విద్యార్థి తన ప్రతిభ పాటవాలను పెంపొందించుకునే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని యువతకు సూచించారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు రెండు ఒకే తాను గుడ్డలని గత తొమ్మిదేళ్లుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఉతుత్త హామీలతో మభ్యపెట్టయే తప్ప ఇప్పటి వరకు ఎలాంటి ఆర్థిక అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టలేదని ఆయన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పిమ్మట నియోజకవర్గంలోని ప్రతి పౌరుడు ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు వీలుగా నియోజకవర్గంలో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసి ప్రతి కుటుంబం ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు ఇంగిలి రామారావు, హుజురాబాద్ మండల అధ్యక్షుడు కొల్లూరి కిరణ్, కిసాన్ సెల్ మాజీ అధ్యక్షుడు పత్తి కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, ఇమ్రాన్, సజ్జు, సలీం, పూదరి రేణుక శివకుమార్ గౌడ్, పార్టీ కార్యకర్తలు, నాయకులు అభిమానులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి కులగణన ఎందుకు చేపట్టడం లేదు ?

- కాంగ్రెస్ పార్టీ బీసీ కులగణనను అడ్డుకుంది
- బిజెపి బిసి సిఎం అనడం శుష్క నినాదం
- అధికారంలోకి రాని పార్టీ బిసి ముఖ్యమంత్రినెలా చేస్తుంది..?
- కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, నవంబర్ 06, (మనం న్యూస్): బిసి కులగణన ఎందుకు చేపట్టడం లేదో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కుల వృత్తులకు చేయూతనివ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీల జీవితాలతో ఆడుకుంటుందని ధ్వజమెత్తారు. బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ ఎందుకు చేయడం లేదని, ఓబీసీ రిజర్వేషన్లను ఎందుకు సక్రమంగా అమలు చేయడం లేదని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దేశంలో బీసీలకు ఇంత అన్యాయం జరుగుతున్న కూడా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మారిందని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు గణేష్ గుప్తా, ఏ జీవన్ రెడ్డిలతో కలిసి కల్వకుంట్ల కవిత విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలు ఉన్నాయి కాబట్టి బీసీలపై ఇతర పార్టీలకు ప్రేమ వచ్చిందని, ఎన్నికలు లేనప్పుడు బీసీలపై ప్రేమ చూపించింది ఎవరనేది తెలంగాణ ప్రజలు ఆలోచిస్తారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ కి ఎన్నికలు ముఖ్యం కాదని, భావి తరాల భవిష్యత్తే సీఎం కెసిఆర్ కి ముఖ్యమని తేల్చి చెప్పారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీ బీసీలకు చేసినంత మంచి పనులు ఏ పార్టీ చేయలేదని అన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా ఉన్న ఒక బీసీ వ్యక్తిని ఎందుకు తొలగించారన్నది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణకు వచ్చే ముందు సమాధానం చెప్పాలని అన్నారు. 'బీసీ అధ్యక్షుడిని తొలగించి కొత్తగా బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని అంటున్నారు. ఉన్న పదవిని ఊడగొట్టి ఎట్టి పరిస్థితుల్లో అధికారంలోకి రాదని తెలిసి మరీ లేని పదవిని ఇస్తామని చెప్పడమంటే బీసీలను రాజకీయంగా మభ్యపెట్టడమే. గత ఎన్నికల్లో బిజెపి 105 స్థానాల్లో డిపాజిట్లు కోల్పోయింది. ఈసారి అన్నిచోట్ల డిపాజిట్లు కోల్పోయే పరిస్థితి ఉంది. బీసీ ముఖ్యమంత్రి ఎక్కడి నుంచి చేస్తారు? బీసీ సీఎం నినాదం కేవలం ఒక రాజకీయ నినాదం, శుష్క నినాదం, శూన్య నినాదం. అది పనికొచ్చే నినాదం కాదు. ' అని స్పష్టం చేశారు. జనగణన చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందని విమర్శించారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయని పార్టీ కాంగ్రెస్ అని తెలిపారు. ఇటువంటి పార్టీ వచ్చి బీసీ డిక్లరేషన్ చేస్తే కాంగ్రెస్ చేసిన పాపాలు తొలగిపోవని, తెలంగాణ బీసీలు చైతన్యం కలిగిన వారు కాబట్టి కచ్చితంగా సీఎం కేసీఆర్ కే అండగా నిలబడతారని తేల్చి చెప్పారు. ఎన్నికలు వచ్చినందునే ఇతర పార్టీలకు బీసీలపై ప్రేమ ఉప్పొంగుతోందని అన్నారు. 2010కి ముందు దాదాపు రూ. 4 వేల కోట్లు ఖర్చు చేసి బీసీ కులగణన చేపట్టారని, కానీ ఇప్పటి వరకు నివేదికను బహిర్గతం చేసే దమ్మూ ధైర్యం లేని పార్టీ కాంగ్రెస్ అని మండిపడ్డారు. 2010లో రాజ్యసభలో మహిళా బిల్లును ఆమోదించిన సమయంలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించలేమని కూడా కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కులగణన అంటేనే ఒక అంటరాని అంశంగా బీజేపీ భావిస్తోందని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం కేసీఆర్ సమగ్ర కుటుంబ సర్వే చేపట్టి రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని అన్ని వర్గాలకు అవసరమైన పనులను చేస్తున్నారని చెప్పారు. బీసీ కులగణన ఎందుకు చేపట్టలేకపోతున్నదో బీజేపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓబీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఎందుకు ప్రవేశపెట్టలేదని ప్రశ్నించారు. జాతీయ బీసీ కమిషన్ ను నిర్వీర్యం చేయడం సరికాదని సూచించారు. 2004లోనే బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్యతో ను తీసుకొని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ను కలిసి ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ వినతి పత్రం అందించారని, 20 ఏళ్లు గడిచినా కూడా కాంగ్రెస్, బీజేపీ పార్టీలు అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ, విశ్వవిద్యాలయాల్లో ఓబీసీ రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయకపోవడంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కులవృత్తుల కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారని, కానీ కేంద్ర ప్రభుత్వం కులవృత్తులకు చేయుత ఇవ్వకుండా వారి బీసీల జీవితాలతో ఎందుకు ఆడుకుంటున్నారని అడిగారు. బీసీల పట్ల కేంద్రం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నా ప్రశ్నించకుండా కాంగ్రెస్ పార్టీ దేశంలో పనికిరాని ప్రతిపక్ష పార్టీగా మిగిలిపోయిందని నిప్పులు చెరిగారు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల పోస్టుల్లో ఎంత మంది బీసీలు ఉన్నారని రాహుల్ గాంధీ చాలా అమాయకంగా మాట్లాడుతున్నారని, గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ న్యాయమూర్తులు ప్రాతినిధ్యం పెంచడానికి ఎందుకు చర్యలు చేపట్టలేదని నిలదీశారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని స్పష్టం చేశారు. తమది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని, బీసీల ప్రభుత్వమని తెలిపారు. బీసీల అభ్యున్నత కోసం అనేక కార్యక్రమాలు చేపడుతూ దేశానికి మార్గనిర్దేశం చేస్తున్న ఎకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిజామాబాద్ అర్బన్ నుంచి కాంగ్రెస్ తరపున షబ్బీర్ అలీ పోటీ చేయడంపై స్పందిస్తూ. కామారెడ్డిలో చెల్లని రూపాయి నిజామాబాద్ ఎలా చెల్లుతుందన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు. కామారెడ్డి నుంచి పారిపోయి వచ్చిన వ్యక్తిని నిజామాబాద్లో ఆదరిద్దామా అన్నదానిపై ప్రజలు ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. షబ్బీర్ అలీ గతంలో గంప గోవర్ధన్ చేతిలో నాలుగు సార్లు ఓడిపోయారని, ఇప్పుడు గణేష్ గుప్త చేతిలో మరోసారి ఓడిపోతారని అన్నారు. అంతకుమించి షబ్బీర్ అలీతో అయ్యేది ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరన్నది చింతించాల్సిన అవసరం తమకు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుల మతాల మధ్య ఎలా చిచ్చు పెడుతున్నదో అన్నదానిపై ప్రజల్లోకి తీసుకెళ్తామని వివరించారు. టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిన విధానాన్ని ప్రజలకు వివరించి మెప్పిస్తామని, నిజామాబాద్ అర్బన్ లో మరొకసారి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గణేష్ గుప్త భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## గాడిదతో వచ్చి నామినేషన్ దాఖలు చేసేందుకు యత్నం

- అడ్డుకున్న పోలీసులు



కామారెడ్డి, నవంబర్ 06, (మనం న్యూస్): నిరుద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొంటూ ఓ నిరుద్యోగి వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టాడు. ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ భాస్కర్ అనే నిరుద్యోగి సోమవారం గాడిదను వెంట బెట్టుకుని స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసేందుకు ప్రయత్నించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రం వద్ద గాడిదను అడ్డుకున్న పోలీసులు నిరుద్యోగిని మాత్రం లోపలికి అనుమతించారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా భాస్కర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. బీర్కూరు మండలం చెందిన భాస్కర్ తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తనకు ఉద్యోగం రాకపోవడంతో నామినేషన్ కేంద్రానికి గాడిదను ఆటోలో తీసుకొచ్చి నామినేషన్ కేంద్రానికి దానిపై వెళ్లేందుకు ప్రయత్నించాడు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగాలు రాక పోవడంతోనే తాను ఈ విధంగా నిరసన తెలపాలని గాడిదపై వచ్చి నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని భాస్కర్ అన్నారు. శాసనసభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థి గాడిద తో వచ్చి నామినేషన్ దాఖలుకు ప్రయత్నించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

## తాగునీటినందించడంలోనూ ఎమ్మెల్యే విఫలమయ్యారు

- బిజెపి అభ్యర్థి రఘునాథ్



నస్పూర్, నవంబర్ 06, (మనం న్యూస్): నస్పూర్ మున్సిపాలిటి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడంలోనూ ఎమ్మెల్యే దివాకర్ రావు విఫలం అయ్యారని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వెరబెల్లి రఘునాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం మున్సిపాలిటి పరిధిలోని సీతారాం పల్లిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ, తలపున గోదావరి ఉన్న స్వచమైన తాగునీరు అందించడంలో ఎమ్మెల్యే దివాకర్ రావు విఫలం అయ్యారని తెలిపారు. ఫిల్టర్ బెడ్ ను కనీసం శుభ్రం చేయడం లేదని, మురికి నీటినే ప్రజలకు సరఫరా చేస్తున్నారని తెలిపారు. నియోజక వర్గ ప్రజల సంక్షేమంను ఎమ్మెల్యే దివాకర్ రావు నిర్లక్ష్యం చేశారని తెలిపారు. ఒక్క అవకాశం బీజేపీ పార్టీకి ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పానుగోటి రంగా రావు, సత్రం రమేష్, జి. వి ఆనంద కృష్ణ, ఈర్ల సాధనందం, సామ్రాజ్ రమేష్, పాషా, రానవేణి శ్రీను, కుర్రే చక్రి, అంబాలా సాగర్, సిరికొండ రాజు, బుసరపు తిరుపతి, సత్యానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ సాగర్ రావుకు ఘన విజయాన్నందించాలి

- టిపిసిసి జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ



మంచిర్యాల, నవంబర్ 06, (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి, ఏఐసీసీ సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును గెలిపించాలని కోరుతూ టిపిసిసి జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల పట్టణంలో ప్రచారాన్ని నిర్వహించారు. 31 వార్డ్లో నాయకులు, కార్యకర్తలతో కలిసి పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఓటర్లకు అర్థం అయ్యేలా వివరించారు. తెలంగాణా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని కోరారు. యువత, మహిళలలకు ,రైతులకు అందరికి అన్ని సంక్షేమ పతకాలు మన కొట్లాడి తెచ్చుకున్న తెలంగాలో అందుకుందామని అన్నారు . బారాసా మోసం చేసి ఎన్నికల్లో గెలిచిందని అన్నారు.కావున కాంగ్రెస్ పార్టీకి తప్పకుండా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారం పట్టణ పార్టీ ఇంచార్జ్ అప్పాస్ శ్రీకాంత్, మహిళా నాయకురాలు గుండా ఉమారాణి, ఎస్. స్వరూప, పెద్దింటి విజయ, కుమార్, హరిచందర్ తదిర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్తోనే అభివృద్ధి సాధ్యం

- కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి

ఆర్మూర్, నవంబర్ 06, (మనం న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం మాక్లూర్ మండలంలోని కొత్తపల్లి, గుంజిలి ,చిక్లి, వల్లభా పూర్,మెట్టు గ్రామాలలో విజయాభేరి ఎన్నికల ప్రచారాన్ని గడప గడప కు కాంగ్రెస్ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటి వరకు లోకల్ వ్యక్తి ఎమ్మెల్యే కాలేదు పక్క నియోజకవర్గం నుండి వచ్చి ఎమ్మెల్యే అయినందు వల్లే అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. స్థానికున్నైన తనకు అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానన్నారు. జీవన్రెడ్డి హయాంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 6 గ్యారంటిలు అమలు చేస్తాం అని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ ప్రచారంలో వినయ్ రెడ్డి తోపాటు అనన్య, గోరత రాజేందర్ మండల అధ్యక్షులు రవి ప్రకాష్, మంద మహిపాల్, భూమేశ్, ముక్కెర విజయ్, గంగాధర్ గౌడ్, వెంకటేశ్వర్లు, డేగ పోశెట్టి, దెగం గంగా రెడ్డి, వాంజరి రాము, గంగయ్య, సాయి రామ్, పురుషోత్తం, రాజు, వినోద్ అరిఫ్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమాలకు.... చెక్ పెట్టినందుకేనా....?

- ప్రజలు ఇబ్బంది పడే పనులను సహించని మంత్రి
- స్వలాభంతో పార్టీని వీడిన... జనమే తనకు ముఖ్యం
- ఎవరేమనుకున్న.... అభివృద్ధి సంక్షేమం ఏజెండానే తన ఆయుధం
- ఓటర్లు గర్వపడేలా 9 సంవత్సరాలు పాలన సాగించా
- గత పాలకులమాదిరిగా అవినీతి అక్రమాలు సహించే ప్రసక్తేలేదు
- 2018 ఎన్నికల అనుభవాలతో.... కిందిస్థాయి క్యాడర్‌ను దింపిన గుంటకండ్ల
- హ్యాట్రిక్ విజయం కోసం వ్యూహ రచనలు సిద్ధం చేస్తున్న వైనం
- "మనం" తో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

సూర్యాపేట, నవంబర్ 06, (మనం ప్రతినిధి)፡ తనను ఎవరు ఎమనుకున్న. ఎన్ని విమర్శలు గుప్పించిన ప్రజల ఇబ్బంది కలిగే ఏ పని తన దృష్టికి వచ్చిన ఉపేక్షించేకపోవడంతో బిఆర్ఎస్ పార్టీపై విషంకక్కుతున్నారని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మనం దిన పత్రికతో తన మనోగతాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను వెల్లడించారు. గత పాలకుల హయంలో సూర్యాపేట ప్రజానీకం నేరుగా తమగోడును శాసనసభ్యుడిని కలిసి చెప్పుకున్న సందర్భాలు లేవని సూర్యాపేటలో వాణిజ్య వ్యాపారలతో పాటు ఇతర రంగాలలో సిండికేట్ దందాలు నిర్వహించారని 2014 జూలై మాసంలో ఎమ్మెల్యేగా గెలిచిన నాటినుండి ఇలాంటి వ్యవహారాలకు పూర్తిగా చరమగీతం పాడి ప్రశాంతమైన వాతవరణంలో ఉద్యోగ వ్యాపారాలు ప్రజలు సాగిస్తున్నారని చెప్పుకోచ్చారు. గతపాలకుల సమయంలో ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు అందలేదని, పైసలు ఇస్తేనే పనులు జరిగే పరిస్థితి ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితిని పూర్తిగా రూపుమాపామని, ఎన్నికల్లో ఒకరకంగా ఓట్లు పడిన తర్వాత మరోరకంగా మాట్లాడే నైజం ప్రతిపక్షపార్టీలదే తప్ప బిఆర్ఎస్ పార్టీకి లేదని అన్నారు.



### ప్రజలు ఇబ్బంది పడే పనులను సహించే ప్రసక్తేలేదు

అధికార బిఆర్ఎస్ పార్టీని అడ్డం పెట్టుకుని ప్రజలను ఇబ్బందిపెట్టే పనులను మా పార్టీ నాయకులైన సరే గడిచిన 9 సంవత్సరాలలో ఏనాడు సహించలేదని, ఇప్పుడు పార్టీని వీడి తనపై విమర్శలు గుప్పించిన వారు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. తమ ఆటలు తన పాలనలో సాగవని తెలిసి పార్టీతో తెగింపు చేసుకుని, బిఆర్ఎస్ పార్టీకి మచ్చ తెచ్చే విధంగా ఆరోపణలు చేస్తున్నారని, ఇటివల ప్రతిపక్షాలు తరుచు విమర్శిస్తున్న విధంగా తానెప్పుడు ఏ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా వ్యవహరించలేదని ఒక ప్రశ్నకు బదులిచ్చారు.

### స్వలాభంతో పార్టీని వీడిన.... జనమే తనకు ముఖ్యం

స్వలాభం కోసం గులాబీ పార్టీని వీడిన నాయకుల కంటే ఎల్లప్పుడు తనను నమ్ముకుని ఉండే సామాన్య కార్యకర్తలు, జనమే పార్టీ బలమని, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందారని విషయాన్ని గుర్తుచేశారు. సబ్బండ వర్గాలకు సిఎం కేసిఆర్ పథకాల పేరుతో న్యాయం చేశారని, రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని జోస్యం చెప్పారు.

### తొమ్మిదిన్నర సంవత్సరాలు ఓటర్లు గర్వపడేలా అభివృద్ధి చేశా

సూర్యాపేట శాసన సభ్యుడిగా రెండు పర్యాయాలు నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించినందుకు గడిచిన తొమ్మిదిన్న సంవత్సరాలలో ఓటర్లు గర్వపడేలా నియోజకవర్గంలో రూ. 7.254 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని, ఇందులో రూ. 15వందల కోట్లతో సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పరిచానని, దీనిలో భాగంగా వి



శాలమైన పట్టణ ప్రధాన రహదారి, మినీట్యాంక్ బండ్, పట్టణ ప్రగతిలో భాగంగా పార్కులు, ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణం, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీనుండి బరిలోకి దిగేముందే అభ్యర్థులకు స్వచ్ఛందంగా ప్రజా సేవా చేసేందుకే ముందుకు రావాలే తప్ప స్వలాభం, సంపాధాక్షతో కాదని చెప్పిన సందర్భాన్ని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఇక్కడి యువతకు సూమారు 4వేల మందికి ఉపాధికల్పించాలనే ఉద్దేశ్యంతోనే దేశంలోనే అగ్రస్థానంలో టాస్క్ సంస్థ ఉందని, దాని ద్వారానే ఐటి హబ్‌ను ఇక్కడకు తీసుకువచ్చానని, పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయాత్నాలు జరిగాయని, ఇలా 60 ఏండ్లలో జరిగే పురోగతి 10 సం.లలో చేసి చూపానని అన్నారు.

### 2018 ఎన్నికల అనుభవాలతో కింది స్థాయి క్యాడర్‌ను దింపాం

ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ పట్టణాలలో 2018 ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని సామాన్యనిడితో మమేకమయ్యే కింది స్థాయి క్యాడర్‌ను రంగంలోకి దింపామని, ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు అర్హులై ఉండి సంక్షేమ ఫలాలు అందని వారి పేర్లతో సహ నమోదు చేసుకునేందుకు ప్రత్యేకంగా చోరువతీసుకుంటున్నామని అన్నారు.

### మూడవ సారి విజయం ఖాయం

అటు రాష్ట్రంలో ఇటు సూర్యాపేట నియోజకవర్గంలో మూడవ సారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రజలు తమను ఆశీర్వదిస్తారని నమ్మకం ఉందని, గుంటకాడి నక్కల మాటలు,తోడేలు రాజకీయాలు, అవినీతి ఆరోపణలు ఎన్ని చేసిన వెనకాడేదిలేదని, జనమే బిఆర్ఎస్ పార్టీకి కొండంత బలమని ప్రతి పక్షనాయకులకు భయపడేదేలేదని చెప్పుకోచ్చారు.

## ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా

- ప్రజల ఆదరణతో ఎమ్మెల్యేగా గెలుస్తా
- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు



హుజూర్‌నగర్, నవంబర్ 06, (మనం న్యూస్): ఆలిండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇంటింటి ప్రచారం చేపడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రచారంలో సింహం గుర్తుపై ఓటు వేయాలని ఓజో ఫౌండేషన్ ద్వారా ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాననిత స్థానికుడినైన తనను మీ బిడ్డగా గుర్తించి సింహం గుర్తుపై మీ అమూల్యమైన ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు, ఓజో ఫౌండేషన్ టీం సభ్యులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌ను ముట్టడిస్తాం




సూర్యాపేట టౌన్, నవంబర్ 06, (మనం న్యూస్): ఎన్నికల నిబంధనల ప్రకారం మూడెళ్లకన్న ఎక్కువ కాలం ఇక్కడే జిల్లా అధికారులుగా విధులు నిర్వహిస్తున్న వారిపై కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ చర్యలు తీసుకోవాలని లేదంటే బిజెపి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు, బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డిలు హెచ్చరించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాగా ఏర్పడి నాటి నుండి డిప్యూటేషన్‌పై వచ్చిన జిల్లా అధికారులు రెండో సారి ఎన్నికలు జరుగుతున్న ఇంకా ఇక్కడే విధులు నిర్వహిస్తున్నారని, మంత్రి జగదీష్‌రెడ్డి గెలుపు కొరకు వీరంతా పని చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాధు చేసిన పట్టించుకోవడంలేదని, బిఆర్ఎస్ గెలుపు కొరకు ఆయన ప్రయత్నిస్తున్నట్లు అనిపిస్తుందని విమర్శించారు. మంత్రికి మేలు చేసేవిధంగా ఇక్కడ అధికారులు పని చేస్తున్నారని, ఓ 19 మంది అధికారులపై పిర్యాధు చేసిన ఏమాత్రం కలెక్టర్‌కు పట్టింపులేకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్నారు. త్వరితగతిన వారిని బదీలి చేయకపోతే బిజెపి నాయకులు, కార్యకర్తలు అంతకలిసి కలెక్టరేట్‌ను ముట్టడించి తీరుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు కౌన్సిలర్ కట్కూరి కార్తిక్‌రెడ్డి, కర్నాటి కిషన్, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి క్యూ కడుతున్న బీఆర్ఎస్ ముఖ్యనాయకులు

- తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే
- ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి





హుజూర్‌నగర్, నవంబర్ 06, (మనం న్యూస్): హుజూర్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలలో, మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు బీఆర్ఎస్‌ను వీడి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీకి మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తేజవత్ రవినాయక్, బెల్లంకొండ శ్రీనివాస్, ముఖ్యనాయకులు దగ్గుపాటి బాబురావు, తేజవత్ సైదులు నాయక్ వారి అనుచరులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పట్టణంలోని కౌండిన్య ఫంక్షన్ హాల్‌లో హుజూర్‌నగర్ పట్టణ, మండల ముఖ్యనాయకులు, బూత్ కన్వీనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో 100శాతం కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ నేతృత్వంలో ప్రజలకిచ్చిన 6గ్యారెంటీ పథకాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు అన్ని విధాల దోచుకోబడ్డారని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హయాంలో జరిగిన అభివృద్ధే తప్ప బీఆర్ఎస్ పాలనలో ఒరిగింది ఏమిలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక బీఆర్ఎస్ పాలకుల అవినీతి అక్రమాలను వెలికితీసి తగిన గుణపాఠం చెప్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాముల శివారెడ్డి, యరగాని నాగన్న, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, దొంగరి వెంకటేశ్వర్లు, తన్నీరు మల్లిఖార్జున్, బాచిమంచి గిరిబాబు, గల్లా వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్, దొండపాటి అప్పిరెడ్డి, చెక్కర వీరారెడ్డి, గెల్లి అర్చనరవి, గూడెపు శ్రీనివాస్, కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్‌కుమార్, కుక్కడపు మహేష్, కోలపూడి యోహాన్, దయాకర్, ముఖ్యనాయకులు, బూత్‌కన్వీనర్లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ గెలుపు శక్తివంచన లేకుండా కృషి చేయాలి

- నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సైదిరెడ్డి దిశానిర్దేశం
- బీఆర్ఎస్‌లో ఆగని చేరికలు



హుజూర్‌నగర్, నవంబర్ 06, (మనంన్యూస్): బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని హుజూర్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుకు నాయకులు, కార్యకర్తలు, బూత్‌కన్వీనర్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాలు శక్తివంచన లేకుండా పనిచేయాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి నివాసంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, ఇంఛార్జులు, సమన్వయ కర్తలు, ముఖ్యనాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి విస్తృతంగా తీసుకెళ్ళాలన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేయాలని మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమని హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ప్రతిఒక్కరికి అండగా ఉంటానన్నారు. 30న జరగనున్న పోలింగ్ రోజు అప్రమత్తంగా ఉండి కారు గుర్తుపై ఓటు వేసేలా ఓటర్లను చైతన్యవంతం చేయాలన్నారు. అనంతరం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత ఉద్యోగులతో, మిర్యాలగూడ రోడ్డులో ఉన్న హమాలీ కార్మికులతో మాట్లాడి బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. మఠంపల్లిలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీ సోమిరెడ్డి మంగమ్మ వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి వారి అనుచరులు సైదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రాముడు, వెంకన్న, జనార్ధన్‌రావు, భూపతి, సరస్వతి, భూమయ్య, భావన, ఆదెమ్మలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు,ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసి ముఖ్యమంత్రి ప్రకటనతో బిజెపి ఆదరణ : సంకినేని



సూర్యాపేట టౌన్, నవంబర్ 06, (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభలో కేంద్ర మంత్రి అమిత్‌షా ఇచ్చిన బిసి ముఖ్యమంత్రి హామీతో పార్టీకి ఆదరణ పెరిగిందని, ఇతర పార్టీల నుండి బిజెపిలోకి వలసలు వస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు తెలిపారు. సోమవారం ఆయన నివాసంలో ఆత్మకూర్ ఎస్ మండలానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు సంకినేని సమక్షంలో బిజెపి కండువ కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు ప్రజలను కేవలం ఓటు బ్యాంకుగానే చూశాసని, ప్రజా సమస్యలను పట్టించుకునే పాపన పోలేదని అన్నారు. బిజెపిలోని సామాన్య కార్యకర్తలకు సైతం సముచిత స్థానం లభిస్తుందని పేర్కోన్నారు. పార్టీలో చేరినవారిలో రావుల వెంకన్న, రమేష్, వెంకటరాములు, దుర్గయ్య, రామస్వామి, ఉపేందర్, తిరుమలేష్, సారయ్య, తదితరులు ఉన్నారు.

### బిజెపి పట్టణ అధ్యక్షుడి నియామకం

సూర్యాపేటలోని ఆర్యవైశ్యులను ఒక్క తాటిపైకి వచ్చేలా ఆ వర్గానికి చెందిన కోటగిరి రాధకృష్ణను పట్టణ బిజెపి అధ్యక్షుడుగా సోమవారం నియమించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్రావు నియామక పత్రాన్ని అందజేశారు.

## ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షుడిగా ముస్తఫ



హుజూర్‌నగర్, నవంబర్ 06, (మనం న్యూస్): పట్టణానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త షేక్. ముస్తఫను ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తూ సోమవారం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉత్తర్వులు జా రీ చేసి నియామక పత్రాన్ని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఎన్ఎస్‌యుఐ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, అమరబోయిన సతీష్, యడ్ల విజయ్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు బాచిమంచి గిరిబాబు, దేవిశెట్టి రామూర్తి, ముశం సత్యనారాయణ, గల్లా వెంకటేశ్వర్లు, సులువ చంద్రశేఖర్, కడియాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు కృషి



సూర్యాపేట, నవంబర్ 06, (మనం ప్రతినిధి): వంద శాతం మ్యానిఫెస్టోను అమలు చేసే పార్టీ ఒక్క బిఆర్ఎస్ పార్టీనే అని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఫంక్షన్‌హాలులో ది సూర్యాపేట కార్పెంటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ పదవీ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అధితిగా మంత్రి పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సిఎం కేసిఆర్ నాయకత్వం లో కడుపు నిండా తిండి దొరుకుతుందని, ఒక్క పూట తిని రెండు పూటలు పస్తులు ఉండే రాష్ట్రాలు భారత దేశంలో ఇంకా ఉన్నాయని ఇది నేను చెబుతున్న విషయం కాదని ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబు తుందని పేర్కోన్నారు. బిఆర్ఎస్ సర్కార్‌లోనే 24 గంటల కరెంట్, రైతుకు పంట సాయం, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, లాంటి అనేక సంక్షేమ పథకాలు కేవలం మీ ఒక్క ఓటుతోనే వచ్చాయని, గత ప్రభుత్వంలో వృద్దాప్య పించన్లు రూ. 200 నుండి ప్రస్తుతం రూ. 4000 లకు చేరుకున్నామని తెలిపారు. మహిళల పక్షపాతి సిఎం కేసిఆర్ కనుకనే మహిళల పేరుతోనే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పేర్కోన్నారు. 2014, 2018 రెండు పర్యాయాలు నన్ను గెలిపించారని, మీరు గర్వపడేలా పని చేశానని, మూడవ సారి తనను గెలిపిస్తే ప్రభుత్వం ఇస్తానంటున్న అన్ని పథకాలను, హమీలను నేరవేర్చుతానని, సూర్యాపేట యువత 4వేల మందికి ఉద్యోగాలను కల్పించడమే తన లక్ష్యమని, దానిలో భాగంగానే ఐటి హబ్, పరిశ్రమహబ్‌ను తీసుకొచ్చమని, సూర్యాపేట నియోజకవర్గంలో ఇల్లులేని కుటుంబం ఉండకూడదని, గృహలక్ష్మి పథకం, ప్రస్తుతం కాసరబాద రోడ్డులో ఉన్న రెండు పడకల గదుల వెంబడి మరికొన్ని డబుల్ బెడ్‌రూమ్‌లను కట్టించి అర్హులకు అందిస్తానన్నారు. నేను ఎవరిని తిట్టడం, కొట్టడం లాంటి పనులు చేయలేదని, మంది ఆస్తులను దోచుకునేదొపిదారులే తనకు శత్రువులని, గతంలో మాదిరిగా రౌడీయిజం తన పాలనలో కొనసాగదని తేల్చిచెప్పారు. గృహలక్ష్మి, బీసీ బందులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని అన్నారు. సిఎం కేసిఆర్ మరోసారి అధికారంలో వస్తే వంట గ్యాస్ ధర రూ. 400, రేషన్ కార్డు ఉన్నవారందరికి సన్నబియ్యం వంటి పథకాలు అందిస్తారని పేర్కోన్నారు. సూర్యాపేట నియోజకవర్గ ప్రజలు తనను నమ్మి ఓటు వేస్తే వారు గర్వించే విధంగా పనులు చేశానని, మరోసారి గెలిపించి శాసన సభకు పంపిస్తే అదే విధంగా పని చేస్తానని వెల్లడించారు. అంతకు ముందు కుడకుడలో అంత్యోదయ మహిళా పరస్పర సహాకార పొదుపు సంఘం సర్వసభ్య సమావేశానికి ఆయన సతీమణి గుంటకండ్ల సునీతతో కలిసి హజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గొపగాని నారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయా సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆ సంఘం నూతన అధ్యక్షుడు బైరోజు లింగాచారి, కార్యదర్శి కట్టోజు గోపి, ఉపాధ్యక్షుడు భూషణం, సభ్యులు బహురోజు ఉపేందర్, పోతుగంటి వీరాచారి, గొవిందచారి, పర్వతం నరేష్, అక్కెనపల్లి శ్రీనివాసచారి, వెంకన్న చారి, మనోహర్, కిరణ్, భరత్ చారి, తదితరులు పాల్గోన్నారు.

## జోరుగా అసుక అమ్రక రవాణా

- సీసీ కెమెరా సాక్షిగా పోతున్న ఇసుక ట్రాక్టర్లు



తిరుమలగిరి, నవంబర్ 06, (మనం న్యూస్): తిరుమలగిరి మండల కేంద్రంలోని అనంతారం బిక్కేరు వాగు నుంచి ఇసుక ట్రాక్టర్లు అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతుంది. ఎన్నికల సమయంలో ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్న పోలీసులు, ఏలాంటి లైసెన్స్, పర్మిషన్ లేకుండా వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు మాత్రం చూసి చూడనట్టుగా పోలీసులు వదిలివేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. అర్ధరాత్రి నుంచి ఉదయం 10గంటల వరకు వెళ్తున్న ట్రాక్టర్లు వెళుతున్నాయి. ఇసుక రవాణాపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అ. దికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## మాథ్యూస్ ఒక్కడే కాదు..
## మరో ఆరుగురూ 'టైమ్డ్ ఔట్' బాధితులే..

- జాబితాలో భారత మాజీ క్రికెటర్

వన్డే ప్రపంచకప్‌లో భాగంగా బంగ్లాదేశ్ – శ్రీలంక మధ్య ఢిల్లీ వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో లంక వెటరన్ బ్యాటర్ ఏంజెలో మాథ్యూస్ అంతర్జాతీయ క్రికెట్ చరిత్రలో తొలి సారిగా 'టైమ్డ్ ఔట్' అయిన బ్యాటర్‌గా నిష్క్రమించాడు. మాథ్యూస్ నిష్క్రమణతో ప్రస్తుతం క్రికెట్ అభిమానుల్లో చర్చ అంతా ఈ అంశం మీదే నడుస్తోంది. మరి మాథ్యూస్ కంటే ముందు ఈ రకంగా ఔట్ అయిన వారు ఎవరైనా ఉన్నారా..? అంటే సమాధానం అవుననే చెప్పాలి. అయితే ఇది ఇంటర్నేషనల్ క్రికెట్‌లో కాదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్లో చోటు చేసుకోవడం గమనార్హం.

### ఏంటీ టైమ్డ్ ఔట్..?

క్రికెట్ చట్టాలు చేసే మెరిల్బోన్ క్రికెట్ క్లబ్ (ఎంసీసీ) నిబంధనల ప్రకారం.. ఒక బ్యాటర్ ఔట్ అయినా లేదా రిటైర్డ్ హార్ట్‌గా వెనుదిరిగినా తర్వాత క్రీజులోకి వచ్చే బ్యాటర్ రెండు నిమి షాలలో బంతిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఒకవేళ అలా జరగని పక్షంలో ఇన్కమింగ్ బ్యాటర్ను టైమ్డ్ ఔట్ రూల్ కింద ఔట్‌గా ప్రకటిస్తారు. శ్రీలంక ఇన్నింగ్స్‌లో మాథ్యూస్ ఈ రూల్ కారణంగానే నిష్క్రమించాడు.




### ఆ ఆరుగురు ఎవరంటే..

మాథ్యూస్ కంటే ముందు క్రికెట్‌లో ఈ రకంగా ఔట్ అయినవారు ఆరుగురు క్రికెటర్లు ఉన్నారు. సౌతాఫ్రికాలో ఈస్టర్న్ ప్రావిన్స్ వర్సెస్ ట్రాన్స్వాల్ మధ్య జరిగిన ఓ మ్యాచ్లో ఆండ్రూ జోర్డాన్ ఇలాగే ఔటయ్యాడు. ఆసక్తికర విషయమేంటంటే.. వరదల కారణంగా ఆండ్రూ జోర్డాన్ స్టేడియానికి రావడం లేట్ అవడంతో అతడిని అంపైర్లు ఔట్‌గా ప్రకటించారు. సౌతాఫ్రికాలోనే బార్డర్ వర్సెస్ ఫ్రీ స్టేట్ మధ్య జరిగిన ఓ మ్యాచ్లో వాస్బర్ట్ డ్రేక్స్ కూడా టైమ్డ్ ఔట్ అయ్యాడు. ఈ గేమ్ కోసం డ్రేక్స్ ఫ్లైట్ ఆలస్యం కావడం వల్ల గ్రౌండ్‌కు రాక ఔట్ అయ్యాడు. ఇంగ్లండ్లోని నాటింగ్హామ్షైర్ వర్సెస్ డర్హమ్ మధ్య మ్యాచ్లో ఛార్లెస్ కుంజే.. క్రీజులోకి నిర్ణీత సమయంలోపు రాకపోవడంతో అంపైర్లు అతడికి షాకిచ్చారు. ఇంగ్లండ్కు చెందిన కాంబ్ సీ అండ్ సీ వర్సెస్ విండ్వార్డ్ మధ్య జరిగిన మ్యాచ్లో ర్యాన్ అస్టిన్ ఇదే రీతిలో నిష్క్రమించాల్సి వచ్చింది. జింబాబ్వేకు చెందిన దేశవాళీ జట్లు మటబిలాండ్ వర్సెస్ మౌంటెనర్స్ మధ్య జరిగిన ఓ మ్యాచ్లో చార్లెస్ కుంజే కూడా టైమ్డ్ ఔట్ అయ్యాడు.

### భారత్ నుంచి కూడా..

ఈ జాబితాలో భారత్ నుంచి ఓ క్రికెటర్ ఉన్నాడు. దేశవాళీలో త్రిపుర తరఫున ఆడిన హేము లాల్ యాదవ్.. 1997 రంజీ సీజన్లో ఒడిషా – త్రిపుర మధ్య జరిగిన మ్యాచ్లో బ్యాటింగ్ చేసేందుకు తన వంతు వచ్చినా క్రీజు లోకి వెళ్లకుండా బౌండరీ లైన్ వద్ద కోచ్‌తో ముచ్చట్లు పెట్టుకుంటూ గడిపాడు. దీంతో అంపైర్లు రెండు నిమిషాల తర్వాత అతడిని ఔట్‌గా ప్రకటించారు.

## ఇండియా-ఆసీస్ టీ20 సిరీస్‌లో
## రాజస్తాన్ రాయల్స్ ఆల్ రౌండర్ ఎంట్రీ!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో రాజస్తాన్ రాయల్స్‌లో ఆడే యువ ఆటగాడు రియాన్ పరాగ్ భారత జట్టులోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. దేశవాళీలో తన సొంత రాష్ట్రం అస్సాం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ యువ ఆల్ రౌండర్ ఇటీవలికాలంలో అంచనాలకు మించి రాణిస్తున్నాడు. ఇటీవలే దేశవాళీలో ముగిసిన దేవ్ధార్ ట్రోఫీతో పాటు సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 (స్మాట్) టోర్నీలో పరుగుల వరద పారించాడు. తద్వారా సెలక్టర్లు.. పరాగ్ను వరల్ కప్ తర్వాత భారత్– ఆస్ట్రేలియా మధ్య జరుగబోయే టీ20 సిరీస్కు ఎంపిక చేయనున్నట్టు తెలుస్తున్నది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో పరాగ్.. ఆడిన పది మ్యాచ్లలో 510 పరుగులు సాధించాడు. ఇందులో ఏకంగా ఏడు అర్ధ సెంచరీలు (ఆరు వరుసగా) కూడా ఉన్నాయి. స్మాట్లో పరాగ్ సగటు 85 కాగా స్ట్రైక్ రేట్ 182.79గా ఉంది. స్మాట్లో అస్సాం జట్టును సెమీ ఫైనల్కు చేరడంతో పరాగ్ కీలక పాత్ర పోషించాడు. బ్యాటర్ గానే గాక బౌలర్గా కూడా పరాగ్.. స్మాట్లో 11 వికెట్లు పడగొట్టాడు. స్మాట్ కంటే ముందే జరిగిన దేవ్ధార్ ట్రోఫీలో కూడా అతడే హయ్యస్ట్ స్కోరర్. ఆ టోర్నీలో ఈస్ట్ జోన్ తరఫున ఆడుతూ ఐదు మ్యాచ్లలోనే 354 పరుగులు చేసిన పరాగ్.. రెండు సెంచరీలు ఓ అర్ధసెంచరీతో రాణించాడు. ఈ టోర్నీలో కూడా పరాగ్ 11 వికెట్లు తీసి ఆల్‌రౌండ్ ప్రదర్శనలతో ఆకట్టుకున్నాడు. దేశవాళీలో పరుగుల వరద పారిస్తున్న పరాగ్‌కు జాతీయ జట్టులో చోటు దక్కడం ఖాయమైందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ మేరకు వచ్చే వారం జట్టును ప్రకటించబోయే సెలక్టర్లు పరాగ్ పేరును చేరుస్తారని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. నవంబర్ 23 నుంచి మొదలు కాబోయే భారత్ – ఆసీస్ టీ20 సిరీస్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లితో పాటు హార్ధిక్ పాండ్యా, సూర్యకుమార్ యాదవ్ వంటి సీనియర్లకు రెస్ట్ ఇచ్చి రుతురాజ్ సారథ్యంలో జట్టును ప్రకటించే అవకాశమున్నట్టు సమాచారం.

## అయితే నువ్వు లేకుంటే నేను..!

- టీమిండియాకు కలిసొస్తున్న రోహిత్-కోహ్లి అనుభవం



భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచ కప్ – 2023లో టీమిండియా వెటరన్ ఆటగాళ్లు, జట్టుకు ప్రస్తుత, మాజీ సారథులైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు అంచనాలకు మించి రాణిస్తున్నారు. వచ్చే వరల్డ్ కప్ నాటికి ఈ ఇద్దరూ ఆడతారో లేదో స్పష్టత లేని నేపథ్యంలో తమ చివరి ప్రపంచకప్‌లో ఇరువురూ జట్టు కోసం పాటు పడుతున్నారు. రోహిత్ విఫలమైతే కోహ్లి.. కోహ్లి ఆడని పక్షంలో రోహిత్లు ప్రత్యర్థులపై విరుచుకుపడుతూ భారత్‌కు అపూర్వ విజయాలు అందిస్తున్నారు. నిన్నటి సౌతాఫ్రికా మ్యాచ్తో కలుపుకుని 8 మ్యాచ్లు ఆడిన ఈ ఇద్దరూ.. తమ అనుభవన్నంతా రంగరించి భారత్‌కు పదేండ్ల నుంచి అందని ద్రాక్షగా ఊరిస్తున్న ప్రపంచ కప్పు సాధించి పెట్టే దిశగా సాగుతున్నారు. ఈ మెగా టోర్నీలో ఇప్పటి వరకూ టీమిండియా సారథి రోహిత్ శర్మ 442 పరుగులు చేయగా కోహ్లి 543 పరుగులు సాధించాడు. వరల్ కప్ ప్రారంభానికి ముందు భారత్.. యువ ఓపెనర్ శుభ్మన్ గిల్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. కానీ అతడు ఒకటి రెండు మ్యాచ్లలో మినహా పెద్దగా ప్రభావం చూప లేదు. కానీ రోహిత్, కోహ్లి మాత్రం అభిమానులను నిరాశపరచడం లేదు.

## సెంచరీతో లంకను ఆదుకున్న అసలంక..

- బంగ్లా టార్గెట్ ఎంతంటే..!

వన్డే వరల్డ్ కప్‌లో భాగంగా శ్రీలంక – బంగ్లాదేశ్ మధ్య ఢిల్లీ వేదికగా జరుగుతున్న 38వ లీగ్ మ్యాచ్లో లంక మిడిలార్డర్ బ్యాటర్ చరిత్ అసలంక (105 బంతుల్లో 108, 6 ఫోర్లు, 5 సిక్సర్లు) సెంచరీతో మెరిశాడు. అసలంకతో పాటు సదీర సమరవిక్రమ (42 బంతుల్లో 41, 4 ఫోర్లు), ఓపెనర్ పతుమ్ నిస్సంక (36 బంతుల్లో 41, 8 ఫోర్లు) రాణించడంతో లంకేయులు 49.3 ఓవర్లలో 279 పరుగులకు ఆలౌట్ అయి ప్రత్యర్థి ఎదుట పోరాడగలిగే లక్ష్యాన్ని నిలిపారు.

ఢిల్లీ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు వచ్చిన లంక.. తొలి ఓవర్లోనే వికెట్ కోల్పోయింది. ఓపెనర్ కుశాల్ పెరీరా (4)ను షోరిఫుల్ ఇస్లాం ఔట్ చేసి లంకకు తొలి షాకిచ్చాడు. రెండో వికెట్‌కు నిస్సంక.. కెప్టెన్ కుశాల్ మెండిస్ (19)తో కలిసి 61 పరుగులు జోడించాడు. కానీ ఆరు పరుగుల వ్యవధిలో లంక రెండు వికెట్లు కోల్పోయింది. మెండిస్ను షకిబ్ ఔట్ చేయగా నిస్సంకను తాంజిబ్ హసన్ సకిబ్ బౌల్ చేశాడు. అనంతరం సమర విక్రమ – అసలంకలు కలిసి నాలుగో వికెట్‌కు 63 పరుగులు జోడించారు.

### మాథ్యూస్ టైమ్డ్ ఔట్..

నిలకడగా ఆడుతున్న లంక ఇన్నింగ్స్‌లో షకిబ్ భారీ కుదుపుతెచ్చాడు. సమరవిక్రమను 25వ ఓవర్లో రెండో బంతికి షకిబ్ ఔట్ చేశాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చినా రెండు నిమిషాల లోపు బంతిని ఎదుర్కోకపోవడంతో వెటరన్ బ్యాటర్ ఏంజెలో మాథ్యూస్ 'టైమ్డ్ ఔట్' కింద పెవిలియన్ చేరాడు. వరుసగా రెండు వికెట్లు కోల్పోయినా అసలంక.. ధనంజయ డిసిల్వ (36 బంతుల్లో 34, 4 ఫోర్లు, 1 సిక్సర్)తో కలిసి లంక ఇన్నింగ్స్ను కుదుటపరిచాడు. ఈ ఇద్దరూ ఆరో వికెట్కు 78 పరుగులు జత చేశారు.

### అసలంక శతకం..

ధనంజయ నిష్క్రమించాక వచ్చిన మహీశ్ తీక్షణ (31 బంతుల్లో 22, 3 ఫోర్లు) ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నా పట్టుదలగా క్రీజులో నిలబడ్డ అసలంక.. షోరిఫుల్ ఇస్లాం వేసిన 48వ ఓవర్లో ఐదో బంతికి రెండు పరుగులు తీసి సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తాంజిమ్ వేసిన మరుసటి ఓవర్లో అసలంక.. ఓ భారీ సిక్సర్ బాదినా నాలుగో బంతికి భారీ షాట్ ఆడబోయి లిటన్ దాస్ చేతికి చిక్కాడు. బంగ్లా బౌలర్లలో తాంజిమ్ హసన్ను మూడు వికెట్లు దక్కగా షకిబ్, షోరిఫుల్ ఇస్లాంలకు తలా రెండు వికెట్లు దక్కాయి.



## దీపావళి పార్టీ..
## ఒకే ఫ్రేమ్‌లో చరణ్, మహేశ్ ఫ్యామిలీ..

వెలుగుల పండుగ దీపావళికి మరో వారం రోజులు మాత్రమే సమయం ఉంది. దీంతో ఈ పండుగకు అంతా సిద్ధమవుతున్నారు. ఇక సెలబ్రిటీలైతే ఇప్పటికే ప్రత్యేక విందు పార్టీలు నిర్వహించి సందడి చేస్తున్నారు. తాజాగా దీపావళి సందర్భంగా నిర్వహించిన ఓ పార్టీలో టాలీవుడ్ స్టార్స్ రామ్ చరణ్, మహేశ్ బాబు తన కుటుంబంతో కలిసి సందడి చేశారు.

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మేఘా ఇంజినీరింగ్ కళాశాల అధినేత మేఘా కృష్ణారెడ్డి, మేఘా సుధారెడ్డి ప్రత్యేక విందు పార్టీ నిర్వహించారు. ఈ పార్టీకి పలువురు స్టార్స్ హాజరై సందడి చేశారు. టాలీవుడ్ మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తన భార్య ఉపాసనతో కలిసి ఈ పార్టీలో మెరిశారు. అదేవిధంగా మరోస్టార్ జంట మహేశ్ బాబు– నమ్రత కూడా హాజరయ్యారు. ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. పార్టీకి సంబంధించిన ఫొటోలను నమ్రత సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ప్రస్తుతం ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ఈ స్టార్స్ జంట ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో మెగా, ఘట్టమనేని అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ఇదే పార్టీకి టాలీవుడ్ స్టార్ హీరో వెంకటేశ్, మంచు విష్ణు భార్య విరానిక కూడా హాజరయ్యారు.

ఇక సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఇద్దరు అగ్ర హీరోలు తమ తదుపరి సినిమాల షూటింగుల్లో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' చిత్రంలో చరణ్ నటిస్తున్న విషయం తెలిసిందే. మరోవైపు స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో కలిసి 'గుంటూరు కారం' సినిమాతో మహేశ్ బిజీగా గడుపుతున్నారు. ఈ రెండు చిత్రాలు త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.





మనం సినిమా
manamcinema

## నిజంగా ఇలాంటి పరిస్థితి చాలా భయానకం

### డీప్‌ఫేక్ వీడియోపై రష్మిక స్పందన



నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకు సంబంధించిన మార్ఫింగ్ వీడియో ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తున్న విషయం తెలిసిందే. వీడియోలో రష్మిక బాగా ఎక్స్‌పోజింగ్ చేసినట్టు కనిపిస్తుంది. ఈ డీప్‌ఫేక్ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోపై నెటిజన్లు, రష్మిక అభిమానులే కాదు.. బాలీవుడ్ బిగ్ బీ అమితాబ్ బచ్చన్ కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై వెంటనే యాక్షన్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోషల్ మీడియాలో వైరలవుతున్న డీప్ఫేక్ వీడియోపై రష్మిక స్పందించారు. ఈ ఘటనపై స్పందించాల్సి రావడం నిజంగా ఎంతో బాధ కలిగిస్తోందని అన్నారు. ఈ మేరకు ట్విట్టర్లో (ఎక్స్) పోస్టు పెట్టారు. 'సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నా డీప్‌ఫేక్ వీడియో గురించి మాట్లాడాల్సి రావడం చాలా బాధ కలిగిస్తోంది. నిజాయితీగా చెప్పాలంటే ఇలాంటి పరిస్థితి ఎదుర్కోవడం భయానకంగా అనిపిస్తోంది. సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయడం కారణంగా ఇలాంటి పరిస్థితి నాకే కాదు.. ప్రతి ఒక్కరికీ పొంచి ఉంది. ఈరోజు ఒక మహిళగా, నటిగా, నాకు రక్షణగా, మద్దతుగా ఉన్న నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, నా శ్రేయోభిలాషులకు నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇలాంటి పరిస్థితే నేను స్కూల్లోనో, కాలేజ్ లోనో చదువుకుంటున్నప్పుడు ఎదురైతే నేను ఏం చేయగలనన్నది ఊహకందని విషయం. అందుకే, ఇలాంటి విషయాలను వెంటనే పరిష్కరించాల్సిన అవసరం ఉంది. మరెంతో మంది ఈ డీప్ ఫేక్ వీడియోల బారిన పడకుండా రక్షించాలి' అని తన పోస్ట్‌లో రాసు కొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.

## జాన్వీ కపూర్ ఒప్పుకుంటుందా ?




దర్శకుడు శంకర్ దర్శకత్వంలో ప్రస్తుతం మెగా పవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా గేమ్ చేంజర్ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం తర్వాత రామ్ చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానాతో ఓ భారీ చిత్రం చేయబోతున్నాడు. ప్రస్తుతానికి ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రం అప్‌డేట్స్ కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ ఉందట. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్‌తో ఈ ఐటమ్ సాంగ్‌ని చేయిస్తే బాగుంటుందని మేకర్స్ ఫీల్ అవుతున్నారు. జాన్వీ కపూర్ ప్రస్తుతం ఎన్టీఆర్ దేవర సినిమాలో నటిస్తోంది. అలాగే ఇక నుంచి వరుసగా తెలుగు సినిమాలు చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ నేపథ్యంలో జాన్వీ కపూర్ ఐటమ్ సాంగ్ చేయడానికి ఒప్పుకుంటుందా ? లేదా ? అనేది చూడాలి. ఏది ఏమైనా చరణ్ సరసన జాన్వీ కపూర్ గాని ఐటమ్ సాంగ్ చేస్తే అదిరిపోతుంది. కాగా ఈ భారీ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీలో ఓ అతిథి పాత్ర ఉందని ఇప్పటికే వార్తలు వినిపించిన సంగతి తెలిసిందే. ఈ అతిథి పాత్రలో ఓ బాలీవుడ్ స్టార్‌ను కూడా తీసుకుంటారని తెలుస్తోంది. ఐతే, ఆ బాలీవుడ్ స్టార్ ఎవరు అనేది తెలియాల్సి ఉంది. అలాగే ఆ మధ్య ఈ సినిమాలో విజయ్ సేతుపతి కూడా విలన్‌గా నటిస్తున్నాడు అని ప్రచారం చేశారు. మరి ఈ వార్తలో ఎలాంటి నిజం ఉందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Nava Telangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godhavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar. 505001, Telangana. Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2017/73893. E-mail Id: editor@manamnews.com.